బాణాసంచా విక్రయ కేంద్రాల అనుమతికై దరఖాస్తు చేసుకోండి



3లో

# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

తపాలా సేవలను తెలుసుకున్న ప్లైన్ స్కూల్ విద్యార్థులు



3లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 283 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 09 అక్టోబర్ 2025



బీసీ రిజర్వేషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు రేపు అంటే గురువారం (అక్టోబర్ 9) మధ్యాహ్నం 2:15గంటలకు వాయిదా వేసింది. తెలంగాణ ప్రభుత్వం తరపున మరికొన్ని వాదనలు వినిపిస్తామని అడ్వకేట్ జనరల్ న్యాయమూర్తులను కోరారు.

## బీసీ రిజర్వేషన్లపై ఎడతెగని

# ఉత్కంఠ..

**బీసీ రిజర్వేషన్లపై విచారణ వాయిదా..**

**హైకోర్టు విచారణ గురువారం కి వాయిదా**

**రోజంతా ఇరు వర్గాల హైవోల్టేజ్ వాదనలు**





**హైదరాబాద్,అక్టోబర్08(పీసీడబ్ల్యూ న్యూస్):** బీసీ రిజర్వేషన్ బిల్లుపై తెలంగాణ హైకోర్టు తీర్పును రేపటి (గురువారం)కి వాయిదా వేసింది. గురువారం మధ్యాహ్నం 2:15గంటలకు విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. బీసీ రిజర్వేషన్లపై మొత్తం 28 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలయ్యాయి. అన్ని పిటిషన్లను కలిపి హైకోర్టు.. బుధవారం మధ్యాహ్నం లంచ్ బ్రేక్ తర్వాత విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు పలు ప్రశ్నలు వేసింది. గవర్నర్ దగ్గర బిల్లు ఎప్పటినుంచి పెండింగ్‌లో ఉంది?, ట్రిపుల్ టెస్టు విధానం అమలు చేశారా?, బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ఎలా నిర్వహించారు?, కమిషన్ రిపోర్ట్ పబ్లికేషన్ చేశారా?, ప్రజల అభ్యంతరాలను స్వీకరించారా?.. అంటూ హైకోర్టు ప్రశ్నించింది. షెడ్యూల్ నోటిఫై అయ్యిందా? అని కూడా ఏజీని ప్రశ్నించింది. వాదనలు ఇంకా వినిపించాల్సి ఉన్నందున విచారణ మిగతా2లో...

## స్థానిక ఎన్నికలకు

# నేడు నోటిఫికేషన్

**హైకోర్టులో విచారణ ఉన్నప్పటికి ప్రక్రియ మొదలు**

**అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డితో మంత్రుల మంతనాలు**



**హైదరాబాద్,అక్టోబర్08(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి గురువారం యథావిధిగా నోటిఫికేషన్ విడుదల కానుంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉదయం 10.30 గంటలకు నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది. హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై విచారణ నేటికి వాయిదా పడినప్పటికీ, ఎన్నికల నోటిఫికేషన్ పక్రియ మాత్రం ఆటంకం లేకుండా ముందుకు సాగనుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు ఈరోజు విచారించింది. విచారణ సందర్భంగా సుదీర్ఘ వాదనలు జరిగినప్పటికీ, తదుపరి విచారణను నేటి మధ్యాహ్నం 2.15 గంటలకు వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. దీంతోమరిన్ని మిగతా2లో...

## గ్రూప్-1 అభ్యర్థులకు

# అండగా ఉంటాం

**ఏ ఒక్కరికీ అన్యాయం జరగరాదు**

**2లక్షల ఉద్యోగాల హామీని నెరవేర్చండి**

**గన్‌పార్క్ వద్ద విద్యార్థులకు మద్దతుగా కవిత దీక్ష**



**హైదరాబాద్,08(పీసీడబ్ల్యూ న్యూస్):** గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. గన్ పార్కు అమరవీరుల స్తూపం వద్ద గ్రూప్-1 అభ్యర్థులు మిగతా2లో...



2లో

**బాణాసంచా తయారీ కేంద్రంలో**

# పేలుడు

**- మంటల్లో ఆరుగురు దుర్మరణం**

**పలువురికి గాయాలు..ఆస్పత్రికి తరలింపు**

**ఘటనపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**

**తక్షణ సహాయక చర్యలకు ఆదేశం**

## జాతీయ భద్రతలో

# రాజీపడ్డ కాంగ్రెస్

**ముంబై దాడులకు ఎందుకు ప్రతీకారం తీర్చుకోలేదు**

**ప్రతీకారం తీర్చుకోకుండా అడ్డుకున్నదెవరు..?**

**తమకు జాతీయ భద్రతే ముఖ్యమన్న ప్రధాని మోడీ**



**ముంబై,అక్టోబర్08(పీసీడబ్ల్యూ న్యూస్):** 2008 ముంబై ఉగ్రవాద దాడుల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన 'బలహీనత'ను ప్రదర్శించిందని ప్రధాని మోడీ ఆరోపించారు. నవీ ముంబై అంతర్జాతీయ విమానా శ్రయం మొదటి దశను ఈ రోజు ప్రధాని నరేంద్రమోడీ బుధవారం ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ హయాంలోని యూపీఏ పాలనపై విమర్శలు గుప్పించారు. అప్పటి రాజకీయ నిర్ణయాలు మరో దేశం నుంచి వచ్చిన ఒత్తిడి ద్వారా ప్రభావితమయ్యాయని ఆరోపించారు. ముంబై దేశంలోని అత్యంత శక్తివంతమైన నగరాల్లో ఒకటి అని, అందుకే ఉగ్రవాదులు 26/11 దాడులకు తెగబడ్డారని అన్నారు. ఇటీవల, కాంగ్రెస్ మాజీ హోం మంత్రి పి. చిదంబరం ముంబై ఉగ్రదాడుల గురించి మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల ఒత్తిడి వల్ల తాము పాకిస్తాన్‌పై దాడి చేయలేదని చెప్పారు. ముంబై దాడు ల తర్వాత మన భద్రతా దళాలు పాకిస్తాన్‌పై దాడి చేయడానికి సిద్ధమయ్యాయయని, కానీ వేరే దేశం ఒత్తిడి కారణంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా2లో...

## రెండు దగ్గు మందులపై నిషేధం

**ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం**



2లో

## ఆర్టీసిని విధ్వంసం చేసిన వారి మొసలి కన్నీరు

## పిసిసి చీఫ్ నివాసంలో

# ఇరు మంత్రుల భేటీ

**- అడ్లూరికి క్షమాపణలు చెప్పిన మంత్రి పొన్నం**

**- కలిసి పనిచేయాలని ఇద్దరికీ మహేశ్ గౌడ్ సూచన**



**హైదరాబాద్,అక్టోబర్08(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్‌లో ఇటీవల ఏర్పడిన అంతర్గత విభేదాలు సర్దుబాటు అయ్యాయి. తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య చెలరేగిన వివాదానికి తెరపడింది. టీపీసీసీ మాజీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చొరవ తీసుకుని ఇరు నేతలకు సర్దిచెప్పడం తో సమస్య పరిష్కారమైంది. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ భేషరతుగా క్షమాపణ తెలిపారు.

మిగతా2లో...



2లో

## 12న పల్స్ పోలియో

# స్పెషల్ డ్రైవ్

**ఐదు జిల్లాలను ఎంపిక చేసిన కేంద్రం**

## 16న ప్రధాని మోడీ శ్రీశైలం పర్యటన

**మంత్రులు,అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష**

**ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని ఆదేశం**



2లో



2లో

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో

# కలసికట్టుగా కృషి

- పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపే లక్ష్యం
- ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి
- పార్టీ నేతలకు కెటిఆర్ దిశానిర్దేశం

# బీసీ రిజర్వేషన్లపై ఎడతెగని ఉత్కంఠ..

(మొదటి పేజీ తరువాయి)

రేపటికి వాయిదా వేయాలని ఏజీ కోరింది. ఇదిలా ఉండగా, నామినేషన్లు వేయకుండా స్టే ఇవ్వాలని పిటిషనర్లు కోరారు. అయితే స్టే ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం.. జీవో 9ని జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ జీవోను సవాల్ చేస్తూ సముద్రాల రమేశ్, బుట్టెంబారి మాధవరెడ్డి.. పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు జీవోను సమర్థిస్తూ తమను ప్రతివాదులుగా చేర్చాలంటూ.. సోమ, మంగళవారాల్లో పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ ఆర్.కృష్ణయ్య, కాంగ్రెస్ నేతలు చరణ్‌కౌశిక్ యాదవ్, ఇందిరా శోభన్ తదితరులు మంగళవారం ఈ పిటిషన్‌లు దాఖలు చేశారు. ఇదిలా ఉండగా, బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు విచారణలో ట్రిపుల్ టెస్ట్ అంశం కీలకంగా మారింది. ట్రిపుల్ టెస్ట్‌ను పాటించకుండా రిజర్వేషన్లపై చట్టం చేయలేరంటూ పిటిషనర్ తరఫు లాయర్ వాదించారు. 50 శాతం రిజర్వేషన్ల పరిధి దాటడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. రాజ్యాంగ బద్ధంగా ఉన్న రిజర్వేషన్ల ప్రకారం.. 2021 డిసెంబర్‌లో ట్రిపుల్ టెస్ట్‌పై మార్గదర్శకాలు ఉన్నాయంటూ గుర్తు చేశారు. బీసీ జనగణన కోసం డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల మేరకు.. రిజర్వేషన్ల శాతం తేల్చాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నట్లు పిటిషనర్ తరఫు లాయర్ గుర్తు చేశారు. అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై శాస్త్రీయ ఆధారాలు చూపలేదని, బీసీ కులగణన చేశారు కానీ బహిర్గతం చేయలేదన్నారు. బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు అంటున్నారని.. ఎస్సీ, ఎస్టీలకు మాత్రం 2011 జనాభా ఆధారం అంటున్నారని, ఎస్టీ, ఎస్టీల జనాభా పెరిగిందా? తగ్గిందా? ఆ లెక్కలు లేవని, ఎస్టీ, ఎస్టీల జనాభా తేలకుండా బీసీ రిజర్వేషన్ల పెంపు ఎలా అంటూ ప్రశ్నించారు. 2018లో 34 శాతం బీసీ రిజర్వేషన్లను ఇదే కోర్టు కొట్టివేసిందంటూ పిటిషనర్ తరఫు లాయర్ ప్రస్తావించారు.

# స్థానిక ఎన్నికలకు నేడు నోటిఫికేషన్

(మొదటి పేజీ తరువాయి)

వాదనలు వినిపిస్తామని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. అయితే, రేపటి నోటిఫికేషన్ ఇవ్వకుండా చూడాలంటూ పిటిషనర్ తరఫు న్యాయవాదులు చేసిన వాదనలను హైకోర్టు పరిగణలోకి తీసుకోలేదు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై విచారణ రేపటికి వాయిదా పడిన వెంటనే, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డితో రాష్ట్ర మంత్రులతోపాటు మరికొందరు ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ సహా ఇతర ముఖ్య నేతలు ఈ భేటీలో పాల్గొన్నారు. హైకోర్టులో జరిగిన సుదీర్ఘ వాదనల తీరుపై చర్చించి, రేపు హైకోర్టులో అనుసరించాల్సిన అంశాలపై అడ్వకేట్ జనరల్‌తో మంత్రులు మంతనాలు జరిపారు. నేడు విడుదల కానున్న నోటిఫికేషన్ తెలంగాణలోని 31 జిల్లాల్లోని 565 మండలాలకు సంబంధించిన స్థానిక సంస్థల ఎన్నికలకు వర్తిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,749 ఎంపీటీసీలు, 565 జడ్పీటీసీలు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికల కమిషన్ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను రెండు విడతల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. రేపు ఆయా జిల్లాల్లోని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారు. మొదటి విడతలో ఎంపీటీసీ, జడ్పీటీసీకు ఎన్నికలు జరగనున్నాయి. ఫస్ట్ ఫేస్?లో 2,963 ఎంపీటీసీ స్థానాలకు, 292 జడ్పీటీసీ స్థానాలకు నోటిఫికేషన్ రిలీజ్ కానుంది. ఇందుకు గాను అక్టోబర్ 9వ తేదీ నుంచి నామినేషన్లు దాఖలు చేయొచ్చు. వీటికి అక్టోబర్ 11వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. మొదటి విడత జరిగే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు అక్టోబర్ 23వ తేదీన పోలింగ్ జరగనుంది. ఓట్ల లెక్కింపు నవంబర్ 11న జరగనుంది.

# బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు

**కోనసీమ,అక్టోబర్08(పీసీడబ్ల్యూ న్యూస్):** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. రాయవరంలోని గణపతి గ్రాండ్ బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు సంభవించింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. మంటల్లో చిక్కుకుని ఆరుగురు సజీవ దహనమయ్యారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని అనపర్తి ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మిగిలిన వారిని ప్రైవేటు ఆస్పత్రులకు తరలించారు. పేలుడు సంభవించడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. మంటల్లో చిక్కుకుని ఆరుగురు సజీవ దహనమయ్యారు. మృతుల్లో నలుగురు మహిళలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. బాణసంచా పరిశ్రమ యజమాని సత్తిబాబు కూడా ఉన్నట్లు సమాచారం. సమాచరం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో 40 మంది కార్మికులు అందులో పనిచేస్తున్నారు. భారీ పేలుడు ధాటికి బాణసంచా తయారీ కేంద్రం షెడ్డు గోడ కూలింది. శిథిలాల కింద మరికొందరు ఉండొచ్చని సమాచారం. ఘటనాస్థలిని రామచంద్రపురం ఆర్డీవో అఖిల పరిశీలించారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ మహేశ్‌కుమార్ స్పందించారు. వారం క్రితమే బాణసంచా తయారీ కేంద్రాన్ని స్థానిక పోలీసులు, రెవెన్యూ సిబ్బంది పరిశీలించి అన్ని రక్షణ చర్యలు ఉన్నట్లు నివేదిక ఇచ్చినట్లు తెలిపారు. అగ్నిప్రమాద నివారణ పరికరాలను గోదాము యజమానులు సక్రమంగా వినియోగించారా? లేదా? అనే విషయాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుంటు న్నామన్నారు. బాణసంచా పేలుడు ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దీనిపై అధికారులతో ఆయన మాట్లాడారు. ప్రమాదంలో పలువురు చనిపోవడంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలు, ప్రస్తుత పరిస్థితి, సహాయకచర్యలు, వైద్యసాయంపై వివరాలను అధికారుల నుంచి ఆయన తెలుసుకున్నారు. ఘటనాస్థలికి వెళ్లి సహాయకచర్యల్లో పాల్గొనాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ ఘటనపై హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ, అగ్నిమాపక శాఖ అధికారులతో ఆమె మాట్లాడారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి తెలిపారు.

# రెండు దగ్గు మందులపై నిషేధం

**● ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం**



**హైదరాబాద్,అక్టోబర్08(పీసీడబ్ల్యూ న్యూస్):** రెండు దగ్గు మందులను నిషేధిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రీలైఫ్, రెస్పీఫ్రెష్-టీఆర్‌ను విక్రయించొద్దంటూ అందులో పేర్కొంది. ఈ రెండు దగ్గు మందుల్లోనూ కల్తీ జరిగినట్లు గుర్తించారు. వీటిని గుజరాత్‌కు చెందిన ఫార్మా కంపెనీల ఔషధాలుగా పేర్కొన్నారు. ఇటీవల మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్టాల్లో 'కోల్డ్‌రిఫ్' అనే దగ్గు మందు వాడడం వల్ల పలువురు చిన్నారులు మృత్యువాత పడ్డట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై దర్యాప్తు జరుగుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇప్పటికే 'కోల్డ్ రిఫ్'ను పూర్తిగా నిషేధిస్తున్నట్టు ఔషధ నియంత్రణ విభాగం డీసీఏ ప్రకటించింది. చిన్నారులలో తీవ్రమైన రోగాల్ని, మరణాలను కలిగిస్తున్న ప్రమాదకర దగ్గు మందులను రాష్ట్ర ప్రభుత్వం నిషేధిస్తూ చర్య తీసుకుంది. రీలైఫ్, రెస్పీఫ్రెష్-టీఆర్ అనే రెండు సిరప్‌లను విక్రయించరాదు అని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయం పిల్లల భద్రతను ముఖ్యంగా పరిగణిం చి తీసుకోవడం విశేషం. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో కోల్డ్‌రిఫ్ సిరప్ కారణంగా 16 చిన్నారుల మరణాలు చోటు చేసుకున్న ఘటనల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. డాక్టర్ల పర్యవేక్షణ లేకుండా ఎడపెడా పిల్లలకు దగ్గు, జలుబు సిరప్‌లు ఇవ్వకూడదని అధికారిక సూచనలు కూడా జారీ అయ్యాయి. కాంచీపురంలో తయారు చేసిన కోల్డ్‌రిఫ్ సిరప్‌పై ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ తనిఖీలు నిర్వహించింది. ఈ సిరప్‌ను తక్షణం తెలంగాణలో విక్రయించరాదని ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రం లోని అన్ని హాస్పిటళ్లు, ఫార్మసీలు ఈ నిషేధాన్ని వెంటనే అమలు చేయాల్సినట్లు సూచించబడింది.

# జాతీయ భద్రతలో రాజీపడ్డ కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

భద్రతా బలగాలను ఆపిందని చిదంబరం అన్నారు. దీనిపై ప్రధాని మోడీ మాట్లాడుతూ.. ఏ దేశం ఒత్తిడి తెచ్చిందో వెల్లడించాలని కాంగ్రెస్‌ను డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం కారణంగా భారత్ తీవ్రంగా నష్టపోయిందని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ బలహీనత ఉగ్రవాదుల్ని బలపరిచిందని, ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా దేశం పదే పదే ఉగ్రవాదానికి మూల్యం చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. ఉగ్రదాడి అనంతరం సైనిక చర్యను అడ్డుకుంటూ ఆనాడు నిర్ణయం తీసుకున్నదెవరో చెప్పాలని కాంగ్రెస్‌ను నిలదీశారు. దేశంలో అత్యంత శక్తివంతమైన నగరాల్లో ముంబై ఒకటి కావడంతోనే ఉగ్రవాదులు దానిపై దాడి చేశారన్నారు. నాటి నిర్ణయం ఎవరు తీసుకున్నారో కాంగ్రెస్ చెప్పాలని, దేశ ప్రజలకు ఈ విషయం తెలియాలని అన్నారు. కాంగ్రెస్ చూపించిన బలహీనతే ఉగ్రవాదులకు బలంగా మారిందన్నారు. జాతీయ భద్రత విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీపడిందని ఆక్షేపించారు. తమ ప్రభుత్వానికి దేశం, దేశ పౌరుల భద్రతే అత్యంత ముఖ్యమని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టామని గుర్తు చేశారు. ఉగ్రవాదంపై తమ ప్రభుత్వం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటుందనడానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు. మన దేశ భద్రత, పౌరుల భద్రత కన్నా మరేది ముఖ్యం కాదని మోడీ అన్నారు. పహల్గామ్ దాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ ప్రస్తావిస్తూ, నేటి భారతదేశం తన శత్రువులను వారి ఇళ్లలోకే వెళ్లి హతమారుస్తోందని ప్రధాని అన్నారు. నవీ ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ 'వికసిత్ భారత్'ను ప్రతిబింబించే ప్రాజెక్ట్ అని ప్రధాని అన్నారు. కొత్త విమానాశ్రయం ద్వారా మహారాష్ట్రలోని రైతుల ఉత్పత్తులు మిడిల్ ఈస్ట్, యూరప్ మార్కెట్లతో అనుసంధానించబడుతాయని చెప్పారు.

# గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టిన ఆందోళనలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రిలిమ్స్ పరీక్షల నుంచే అవకతవకలు జరుగుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పేరు కోసం బోగస్ ఉద్యోగాలు ఇవ్వొద్దని చెప్పారు. అభ్యర్థులు ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం కష్టపడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని గుర్తుచేశారు. పారదర్శకంగా పరీక్షలు పెట్టండి. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక పాత ఉద్యోగాలే ఇచ్చారు. ఇవి తప్పుడు పరీక్షలు. కాంగ్రెస్ కోసం వారిని ఎంపిక చేశారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడాలి. మిమ్మల్ని విద్యార్థులు నమ్మారు.. వారి పక్షాన నిలబడండి. మూల్యాంకనం సరిగా జరగాలి. కోర్టుల్లో జడ్జీలకు అర్థం అయ్యేదాకా పోరాటం చేస్తాం. గ్రూప్-1 నియామకాలను రద్దు చేసి.. మళ్లీ పరీక్ష నిర్వహించాలని కవిత డిమాండ్ చేశారు. గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత బుధవారం నిరసనకు దిగారు. నిరుద్యోగులకు మద్దతుగా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. విద్యార్థుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో కొంత మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి గ్రూప్ 1 పెట్టారా అని ప్రశ్నించారు. తెలిసో తెలియకనో గత పదేళ్లలో గ్రూప్ 1 పెట్టలేదన్నారు. నిరుద్యోగులతో అధికారంలోకి వచ్చి వాళ్ళనే రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. పరీక్ష రాసిన విద్యార్థులు.. ఉద్యోగాలు వచ్చిన విద్యార్థులు రాసిన పేపర్లు బయట పెట్టమని అడుగుతున్నారన్నారు. 50 వేల పాత ఉద్యోగాలు ఇచ్చి తాము ఇచ్చినం అని అంటున్నారని విమర్శించారు. ప్రొఫెసర్ హరగోపాల్‌ను స్వయంగా కలుస్తామని.... వ్యవస్థ ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులలో నిరుద్యోగులను మోసం చేస్తే కుర్చీలో నుంచి తీసి బయట పడేస్తారని హెచ్చరించారు. ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ మీటింగ్ ఉందన్నారు. ప్రజా ఆగ్రహానికి గురికావొద్దని ప్రభుత్వానికి సూచించారు. ఉద్యోగాలు వచ్చిన వారిపై తమకు కోపం లేదని.. అక్రమంగా తెచ్చుకున్న వారిపైనే కోపమని కవిత స్పష్టం చేశారు.

# పిసిసి చీఫ్ నివాసంలో ఇరు మంత్రుల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు వ్యక్తిగతంగా క్షమాపణలు చెబుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నివాసంలో ఈ మంత్రులిద్దరూ భేటీ అయ్యారు. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ నివాసంలో ఇరువురు మంత్రుల మధ్య సయోధ్య కుదిరింది. బుధవారం ఉదయం పీసీసీ చీఫ్ నివాసంలో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో అడ్లూరికి పొన్నం క్షమాపణలు చెప్పారు. దీంతో ఇరువురి మధ్య వివాదం ముగిసింది. దీనిపై పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్ చేశారన్న వ్యాఖ్యల పట్ల మరో మంత్రి లక్ష్మణ్ నొచ్చుకోవడంతో యావత్ సమాజం కొంత బాధపడిందన్నారు. మంత్రుల మధ్య జరిగిన సంఘటన కుటుంబ సమస్యగా వెల్లడించారు. జరిగిన సంఘటన పట్ల చింతిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పారన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కష్టపడి పైకొచ్చిన నేతలని తెలిపారు. ఈ సమస్య ఇంతటితో సమసిపోవాలని యావత్ మాదిగ సామాజిక వర్గానికి పీసీసీ చీఫ్ విజ్ఞప్తి చేశారు. ఎక్కడ మాట్లాడినా కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సహచర మంత్రివర్గానికి కూడా విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల పార్టీ అని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఆశయాన్ని ఆకాంక్షలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహాయంతో కుల సర్వే పారదర్శకంగా నిర్వహించామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మూడు చట్టాలు తీసుకొచ్చామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. పొన్నం క్షమాపణ కోరడంతో ఈ సమస్య ఇంతటితో సమసిపోయిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. పొన్నం ప్రభాకర్‌ను గౌరవిస్తా.. కానీ ఆయన వాఖ్యల పట్ల మాదిగ జాతి బాధపడిందన్నారు. అట్టడుగు సామాజిక వర్గాలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని తెలిపారు.

# 16న ప్రధాని మోడీ శ్రీశైలం పర్యటన

**● మంత్రులు,అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష**

**● ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని ఆదేశం**

**అమరావతి,అక్టోబర్08(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రధాని నరేంద్ర మోదీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని మంత్రులకు సిఎం చంద్రబాబు సూచించారు. విశాఖను మించిన స్థాయిలో కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఆయన పర్యటనను విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ నెల 16న ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. మంత్రులు నారా లోకేశ్, బీసీ జనార్దన్ రెడ్డి, అనగాని సత్యప్రసాద్, కందుల దుర్గేష్, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా పాల్గొన్నారు. కర్నూలు పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి దర్శనం చేసుకోనున్నారు. అనంతరం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరులో నిర్వహించే బహిరంగ సభకు హజరవుతారు. జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా ప్రధాని పాల్గొననున్న ఈ సభను విజయవంతం చేయాలని సీఎం దిశానిర్దేశర చేశారు. ప్రధాని పర్యటన సందర్భంగా వాతావరణ పరిస్థితులను చూసుకుని.. అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

# 12న పల్స్ పోలియో స్పెషల్ డ్రైవ్

**హైదరాబాద్,అక్టోబర్08(పీసీడబ్ల్యూ న్యూస్):** 12న రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో పల్స్ పోలియో వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నారు. మన రాష్ట్రంలో పోలియో చివరి కేసు 2007లో నమోదు అయింది. మన దేశంలో 2011లో చివరి కేసు నమోదు అయింది. గత 3 సంవత్సరాలుగా బంగ్లాదేశ్, పాకిస్తాన్ తదితర దేశాల్లో పోలియో కేసులు నమోదు అవుతున్నాయని కేంద్ర వైద్యారోగ్య శాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో.. ఆయా దేశాల నుంచి రాకపోకలు జరుగుతున్న దేశంలోని పలు జిల్లాల్లో పోలియో వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కేంద్ర ఆరోగ్యశాఖ నిర్ణయించింది. ఇందుకోసం దేశవ్యాప్తంగా 290 జిల్లాలను ఎంపిక చేయగా, అందులో మన రాష్ట్రం నుంచి 5 జిల్లాలు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, హన్మకొండ ఉన్నాయి. ఈ ఐదు జిల్లాలతో పాటు వరంగల్ జిల్లా పరిధిలోని పట్టణ ప్రాంతంలోనూ వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ నిర్ణయించింది. ఈ 5 జిల్లాల పరిధిలో 0-5 సంవత్సరాల వయసు పిల్లలు 17,56,789 మంది ఉన్నట్టు అధికారులు అంచనా వేశారు. వీరందరికీ ఈ నెల 12న స్పెషల్ డ్రైవ్‌లో పోలియో వ్యాక్సిన్ వేయనున్నారు. అప్పుడే పుట్టిన శిశువుల దగ్గర్నుంచి, 5 సంవత్సరాల వయసున్న పిల్లలందరికీ వ్యాక్సిన్లు వేయించాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికలో కలసికట్టుగా కృషి

**- పార్టీ నేతలకు కెటిఆర్ దిశానిర్దేశం**

**హైదరాబాద్,అక్టోబర్08(పీసీడబ్ల్యూ న్యూస్):** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయానికి కృషి చేయాలని భారత రాష్ట్ర సమితి నేతలకు కేటీఆర్, హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, దాన్ని సమర్థంగా ఉపయోగించుకోవాలన్నారు. ఈమేరకు బుధవారం సమావేశం నిర్వహించారు. మాగంటి సునీత, దివంగత మాగంటి గోపీనాథ్ సోదరుడు వజ్రనాథ్ తదితర పార్టీ నేతలు హాజరయ్యారు. ఎన్నికల బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌ఛార్జిలు సమన్వయంతో పనిచేయాలి. ఎవరికి వారు తమకు అప్పగించిన డివిజన్లలో పూర్తిస్థాయిలో బాధ్యతలు నిర్వర్తించాలి. బాకీ కార్డుల ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పాదయాత్రలు నిర్వహించాలి. బూత్ కమిటీలు నిరంతరం ఓటర్లతో సంప్రదింపులు జరపాలి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గెలిస్తేనే రాష్ట్ర ప్రభుత్వానికి చెక్ పడుతుందని పేర్కొన్నారు. ప్రచారం చివరి దశలో రోడ్ షోలు నిర్వహించాలని నిర్ణయించారు. పార్టీ అధినేత కేసీఆర్ కూడా ప్రచారానికి రావాలని కొందరు నేతలు ప్రతిపాదించినట్లు సమాచారం. అయితే దీనిపై తదుపరి ఆలోచన చేస్తామని అన్నారు. అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ వాటిని నెరవేర్చడంలో విఫలం అయ్యిందన్నారు.

# ఆర్టీసిని విధ్వంసం చేసిన వారి మొసలి కన్నీరు

**ఛలో బస్ భవన్ పేరుతో రాజకీయ కుట్రలు**

**బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం**

**హైదరాబాద్,అక్టోబర్08(పీసీడబ్ల్యూ న్యూస్):**

బీఆర్ఎస్ పార్టీ చేపట్టబోతున్న ఛలో బస్ భవన్ కార్యక్రమంపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఛలో బస్ భవన్ చేపట్టేవారు ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. ఛలో బస్ భవన్‌తో అనవసరమైన రాజకీయ కుట్రకు తెరలేపుతున్నారని ఆరోపించారు. ఆర్టీసీ కార్మికులపై కేసులు పెట్టిన వాళ్లు ఈ రోజు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. గతంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే మాజీ సీఎం కేసీఆర్ కనీసం పట్టించుకోలేదని గుర్తు చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం గాంధీ భవన్‌లో మాట్లాడారు.. ఆర్టీసీపై బీఆర్ఎస్ నేతలు రాజకీయం చేస్తున్నారని పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఆర్టీసీలో అనేక సంస్కరణలు తీసుకువచ్చామని తెలిపారు. ఆర్టీసీ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సంరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ బకాయిలను తాము కడుతున్నామని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం గుడిని, గుడి లింగాన్ని మింగినట్టు ఆర్టీసీని పూర్తిగా ధ్వంసం చేసిందని విమర్శించారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఛార్జీలు పెంచలేదని స్పష్టం చేశారు. ఆర్టీసీ పరిరక్షణ కోసం కొంత ఛార్జీలు పెంచామని పేర్కొన్నారు. ఆర్టీసీకి లాభాలు వచ్చే విధంగా కార్యాచరణ తీసుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం సిటీ బస్సుల్లో పెంచిన ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ.. రేపు(గురువారం) బీఆర్ఎస్ పార్టీ ఛలో బస్ భవన్‌కు పిలుపునిచ్చింది.

# చిన్నబోయినపెల్లి కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ మహిళ కమిటీ ఎన్నిక...



**ములుగు,అక్టోబర్08(పీసీడబ్ల్యూ న్యూస్):**మండల మహిళా అధ్యక్షురాలు కర్ల అరుణ గారి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మండల అధ్యక్షుడు చిటమట రఘు గారు ముఖ్యఅతిధులుగా విచ్చేసినారు.బిఆర్ఎస్ బాకీ కార్డును గ్రామ ప్రజలకు వివరించిన ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ బృందం...దొరల పాలన వీడండి, ఇంటింటికి వచ్చే ప్రజాపాలనను ఆశీర్వదించి గెలిపించండి... గత పదేండ్లలో జరగని అభివృద్ధి ములుగు నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్న మంత్రి సీతక్కఈ సందర్భంగా చిటమట రఘు గారు మాట్లాడుతూ...ఒక దళిత నాయకుడే మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి...ప్రతి దళిత కుటుంబానికి 3 ఎకరాల భూమి ప్రతి నిరుద్యోగికి 3016/-కేజీ టు పీజీ నిర్బంధ విద్య ప్రతి ఇంటికో ఉద్యోగం పోడు భూముల పట్టా ముస్లిం మైనారిటీలకు 12% రిజర్వేషన్లు ST,గిరిజనులకు 12% రిజర్వేషన్లు అమరుల కుటుంబంలో ఒకరికి లేదా అర్హత ఉంటే ఇద్దరికి ఉద్యోగ అవకాశం ఉక్కు ఫ్యాక్టరీ వాని తాత జేజమ్మ మెడలు వంచి తెచ్చే బాధ్యత నాది అన్న చంద్రికాక కెసిఆర్ లక్షల కోట్ల అవినీతి చేసిన బిఆర్ఎస్ పార్టీ అక్రమాలను వెల్లడించారు.గత బిఆర్ఎస్ 10 ఏళ్ల బాకీ కార్డును



ప్రజలకు వివరించారు.అదేవిధంగా రానున్న స్థానిక ఎన్నికలల్లో గెలుపు లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి. ప్రజాసేవలో అంకితభావం ఉన్న అభ్యర్థులను గెలిపించుకుందాం. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులపై అసహనం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిత్యం అసత్య ప్రచారాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ పై విషం కక్కుతున్నారు. ఏటూరునాగరం మండలానికి బస్ డిపో, సెంట్రల్ లైటింగ్, అగ్నిమాపక భవనం, గ్రామ గ్రామన సిసి రోడ్లు, ముస్లిం కమ్యూనిటీ హాల్, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణ రుణాలు వేల కోట్ల నిధులు, మేడారం కు 150 కోట్లు, కొండాయి బ్రిడ్జికి 16 కోట్లు, కొత్త రేషన్ కార్డులు, 50వేల పైగా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉచిత బస్సు, సన్న బియ్యం పంపిణీ.ఉచిత కరెంటు, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ అభివృద్ధి దిశగా పరుగెత్తుతుందని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన గత ప్రభుత్వం ప్రజలకు ఇప్పటికి బాకీ పడ్డారని గుర్తు చేశారు.**కమిటీ సభ్యుల వివరాలు:** అధ్యక్షురాలు :ఎస్కె యాఖు ఉపాధ్యక్షురాలు: 1).చితిబోతుల వినోద 2).మామిడి లావణ్యప్రధాన కార్యదర్శి:ఎస్కె నూర్జన్57) బూత్ ఇంచార్జి:1.చాడ సుమలత2.జరుపుల స్వాతి,3.పాక సమ్మక్క, 4.లక్ష్మి58) బూత్ ఇంచార్జి:1.దొడ ఉషమ్మ2.దొడ శంకరమ్మ3.తిప్పని రాజేశ్వరి మహిళలను నియమించారు... ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు చేల వినయ్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండి గౌస్ పాషా, టౌన్ యూత్ అధ్యక్షుడు బండారి లక్కీ, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గికూరు భాగ్య,యూత్ నాయకుడు ఠాగూర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కుక్కల రాములు,కుంభం రాజేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు భూసాని నరేష్,గంట ఠాగూర్, పాయిని నర్సయ్య, ప్రసాద్, సంతోష్, రాకేష్, సురేష్, డింపుల్, కిషోర్,సైదులు,రాములు, ఏలోనూ, నీలం శ్రీనివాస్,అశోక్, అఖిల్, ఎస్కె పాషా,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు...

# గంజాయి ట్రాన్స్ పోర్ట్ చేస్తూ పట్టుబడిన పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు

## రూ.20 లక్షల 50 వేల విలువ చేసే గంజాయిని పట్టుకున్న కెయుసి పోలీసులు

**హనుమకొండ, అక్టోబర్08(పీసీడబ్ల్యూ న్యూస్):** గంజాయి ట్రాన్స్ పోర్ట్ చేస్తూ పట్టుబడిన పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులను కె యు సి పోలీసులు పట్టుకున్నారు.హనుమకొండ ఏ సి పి పి. నర్సింహారావు కేసు వివరాలు తెలుపుతూ రూ. 20 లక్షల 50 వేల విలువ చేసే గంజాయిని ట్రాన్స్ పోర్ట్ చేస్తున్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులను పక్క సమాచారంతో కాకతీయ యూనివర్సిటీ పోలీసులు పట్టుకున్నారని, వారిని విచారించగా ఏ1: రాను హొూస్సైన్, తండ్రి పేరు: అల్తాఫ్ హొూస్సైన్, వయస్సు: 33 సంవత్సరాలు, కులం: ముస్లిం, వృత్తి : పెయింటింగ్ పని ఆర్/ఓ సుకరుర్కుతి, కోచ్ బెహార్, దిన్హత, బెస్ట్ బెంగాల్ రాష్ట్రము అనే వ్యక్తి గత నాలుగు నెలల క్రితం తన సొంత గ్రామం నుండి గంజాయి సప్లయ్ చేసే కృష్ణ చంద్ర బర్మన్, తండ్రి పేరు : సిరెన్ బర్మన్, ఆర్/ఓ సదిఅలేర్ కుతి, కోచ్ బేహార్, వెస్ట్ బెంగాల్ అనే వ్యక్తి దగ్గర నుండి తన వద్ద ఉన్న డబ్బులతో గంజాయిని కొనుగోలు చేసి సికింద్రాబాద్



రైల్వే స్టేషన్ మరియు కూలీల అడ్డ వద్ద అమ్మేసరికి తనకు అధిక లాభం రావడంతో అట్టి డబ్బులను జల్సాలకు ఖర్చు చేసుకున్నాడని, ఇట్టి విషయాన్ని తన చిన్ననాటి స్నేహితుడు అయిన ఏ2: నూర్ మహమ్మద్ మియా, వయస్సు: 32 సంవత్సరాలు, కులం: ముస్లిం, వృత్తి: సెంట్రింగ్ పని, ఆర్/ఓ కోచ్ బేహార్, దిన్హత, వెస్ట్ బెంగాల్ అనే వ్యక్తి కి తెలియజేసి మనమిద్దరం గంజాయి ట్రాన్స్ పోర్ట్ చేసి అమ్ముతే అధిక డబ్బులు సంపాదించవచ్చునని అనుకోని వీరిద్దరూ కలసి గత నెలలో చెరో ఒక లక్ష రూపాయలను రెడి చేసుకొని గంజాయి అమ్మే కృష్ణ చంద్ర బర్మన్ వద్ద రూ. 2 లక్షలతో మొత్తం 41 కిలోల గంజాయి ని కొనుగోలు చేసి లగేజ్ బ్యాగులలో ఎవ్వరికి అనుమానం రాకుండా ప్యాక్ చేసుకొని తేది: 04-10-2025 కోచ్ బేహార్ రైల్వే స్టేషన్ లో సికింద్రాబాద్ కు వెళ్ళే రైలు ఎక్కి వస్తుండగా వీరిద్దరూ పోలిస్ వారిని చూసి భయపడి తేది: 06-10-2025 వ రోజు మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో దిగి అక్కడ నుండి బస్సులో హనుమకొండ బస్ స్టేషన్ కు వచ్చి మంగళవారం హైవే లొకేషన్ చూసుకొని ముచ్చెర్ల క్రాస్ వద్ద దిగి సికింద్రాబాద్ కు వెళ్ళుటకు లారీలు అపే క్రమంలో వారిని పట్టుకొని అదుపు లోకి తీసుకొని గంజాయి సిజ్ చేసినాము అని, వారి దగ్గర మూడు సెల్ ఫోన్స్ సీజ్ చేసి రిమాండ్ తరలించినాము అని తెలిపి ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెడుతామని తెలిపినారు. ఈ సందర్భంగా హనుమకొండ ఏ సి పి కె యు సి పి ఎస్ ఇన్స్పెక్టర్ ఎస్. రవికుమార్ ను, ఎస్ ఐ ఎ.కళ్యాణ్ కుమార్ ను మరియు పెట్రోలింగ్ పోలీసులను అభినందించినారు.

# ట్రాఫిక్ నియంత్రణకై పోలీస్, మున్సిపల్ కలసి పనిచేద్దాం



## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**హనుమకొండ, అక్టోబర్08(పీసీడబ్ల్యూ న్యూస్):**ట్రాఫిక్ నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకై పోలీసులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సమన్వయంతో పని చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.వరంగల్ ట్రై సిటీ పరిధిలో రోజు రోజుకి వాహనాల సంఖ్య పెరిగి పోతువుం డడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తున్నాయి. ఈ సమస్యను అధిగమించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్, వరంగల్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహేత్ బాజ్ పాయి ఆధ్వర్యంలో ట్రాఫిక్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నగరంలో పార్కింగ్ స్థలాల ఏర్పాటు, రోడ్ల ఆక్రమణలు, ప్రధాన రోడ్ల మార్గంలో వాహన దారులకు ప్రమాదకంగా మారిన



గుంతల మరమ్మత్తులు, వడ్డేపల్లి, కాళోజి సెంటర్, తెలంగాణ జంక్షన్, మడికొండ చౌరస్తా మరో రెండు ప్రాంతాల్లో నూతనంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు, ప్రదానం రోడ్లపై వ్యాపార సైన్ బోర్డుల తొలగింపుతో పాటు వ్యాపార సముదాయాల్లోని సెల్లారుల్లో వాహనాలు మాత్రమే పార్కింగ్ చేసే విధంగా తగు చర్యలు తీసుకొవాలని ముఖ్యంగా ప్రధాన రోడ్డు మార్గం లోని డివైడర్ల ఎత్తును పెంచాలని అలాగే రోడ్లపై వినియోగం లో లేని కరెంటు, టెలిఫోన్ స్తంభాల తొలగించడం, వర్ష కాలంలో వరద నీరు రోడ్లపై నిలిచి వాహన రాకపోకల కు ఇబ్బందులు కలిగే ప్రాంతాల్లో వరద నీరు సాఫీగా పోయేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుక వచ్చారు. ట్రాఫిక్ అధికారులు సూచనలపై మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీస్, మున్సిపల్ అధికారులు కలసి పని చేయాల్సిన అవసరం వుందని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల నివారణకై గుంతలు పడిన ప్రాంతాలతో పాటు డివైడర్ల ఎత్తున పెంపు ప్రాంతాలకు సంబంధించి పూర్తి వివరాలు ట్రాఫిక్ అధికారులు అందజేయాలని, ముఖ్యంగా ట్రై సిటీలో పార్కింగ్ స్థలాల గుర్తించేందుకు పోలీస్, మున్సిపల్ అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి పార్కింగ్ కు అనువైన ప్రాంతాలను గుర్తింపు, రోడ్లపై ఆక్రమణల తొలగింపుపై మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ "ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించడానికి పోలీస్, మున్సిపల్ శాఖల సంయుక్త సమన్వయం అత్యంత అవసరం. ఇరువురు శాఖలు కలసి పనిచేస్తేనే నగర ట్రాఫిక్ సాఫీగా సాగి రోడ్డు ప్రమాదాలను తగ్గించగలం" అని సీపీ పేర్కొన్నారు.ఈ సమావేశంలో ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయ, ఇన్స్ స్పెక్టర్లు సీతా రెడ్డి, వెంకన్న, సుజాత తో పాటు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# తపాలా సేవలను తెలుసుకున్న షైన్ స్కూల్ విద్యార్థులు



**హనుమకొండ, అక్టోబర్08(పీసీడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ లోని షైన్ ఉన్నత పాఠశాల ఎలైట్ క్యాంపస్ రాంనగర్ విద్యార్థులు ఫిలాటెలి డే సందర్భంగా స్థానిక తపాలా కార్యాలయంను సందర్శించి అక్కడ పోస్టల్ స్టాంప్లను తిలకించి తపాలా సేవలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పి మూల రమాదేవి, పోస్ట్ మాస్టర్ పవన్ కుమార్, పోస్టల్ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్ డైరెక్టర్లు కవిత, రమ ప్రిన్సిపల్ ప్రగతి రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాణాసంచా విక్రయ కేంద్రాల అనుమతికై దరఖాస్తు చేసుకోండి

## ● వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**హనుమకొండ, అక్టోబర్08(పీసీడబ్ల్యూ న్యూస్):** తాత్కాలిక బాణాసంచా విక్రయాలతో పాటు బాణాసంచా నిల్వ చేసుకొనిందుకు అనుమతి కోసం ఆసక్తి కల్గిన వ్యక్తులు, సంస్థలు దరఖాస్తు చేసుకోవాలసిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ప్రకటన విడుదల చేశారు. దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు ఫారంతో తప్పనిసరిగా అగ్నిమాపక విభాగం అధికారులు జారీచేసిన ఎన్. ఓ. సి తో పాటు, ప్రైవేట్ స్థలాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు అయితే స్థల యజమాని అనుమతి పత్రం, అలాగే ప్రభుత్వ స్థలాల్లో అయితే సంబంధిత ప్రభుత్వ అధికారుల అనుమతి పత్రం, పక్క నిర్మాణాల్లో ఏర్పాటు చేస్తూన్నట్లు అయితే పక్కవారి అనుమతితో పాటు పక్క భవన బ్లూ ప్రింట్ తో పాటు స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, ఆదాలట్ శాఖలో ఎనిమిది వందల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు జామ చేసినట్లుగా బ్యాంక్ చాలన్ తో దరఖాస్తు దారులు దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుంది. పూర్తి చేసిన దరఖాస్తులను అక్టోబర్ 16వ తేదీలోపు సంబంధిత జోన్లకు చెందిన డీసీపీ స్థాయి అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులు బాణాసంచా అనుమతులు జారీ చేస్తారు.

# పాత నేరస్తుడు జెకే మహేష్ అరెస్ట్, రిమాండ్‌కు తరలిపింపు

## ● ఖానాపూరం హావేలి ఇన్స్ ఫెక్టర్ భానుప్రకాష్

**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** చట్టవిరుద్ధమైన కార్యకలాపాలతో ప్రజలను భయభ్రంతులకు గురి చేస్తున్న రౌడీషీటర్ జెకే మహేష్‌తో పాటు మరో నిందుతుడు రబ్బానీ ను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు ఖానాపూరం హావేలి ఇన్స్ ఫెక్టర్ భానుప్రకాష్ తెలిపారు. నిందుతుడు మహేష్ గంజాయి సరఫరా, దాడులు, దౌర్జన్యలు, బెదిరింపులు, హత్యాయత్నం, భూకబ్జాలకు పాల్పడుతూ... వరుస నేరాలతో ప్రజలను భయభ్రంతులకు గురిచేస్తున్న నేపథ్యంలో నిందుతుడి నేర ప్రవృతిని శాశ్వతంగా చెక్ పెట్టడానికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు టౌన్ ఏసీపీ రమణమూర్తి పర్యవేక్షణలో ఇటీవల గాంధీ జయంతి రోజున నగరంలోని శ్రీనగర్ ప్రాంతంలో ఇద్దరు రౌడీ షీటర్లు దాడులకు తెగపడిన కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. గతంలో మధ్యప్రదేశ్ లోని మోరిని జిల్లాలో నమోదు అయిన గంజాయి కేసులో నేరం రుజువు కావడంతో మహేష్ కు 10 సంవత్సరాల జైలుశిక్ష పడినట్లు తెలిపారు. మొత్తం 18 కేసుల్లో ఇల్లందు పోలీస్ స్టేషన్ లో (13 ) కేసులు, హైదరాబాద్ లోని కూకట్ పల్లి, ఉప్పల్, వనస్థలిపురం (3) కేసులు, ఖమ్మం ఖానాపురం హావేలి పోలీస్ స్టేషన్ లో (1) కేసుతో పాటు మధ్యప్రదేశ్(1) కేసుల్లో ఉన్నాడని అన్నారు. పలు కేసుల్లో అరెస్ట్ అయి జైలుకు వెళ్లి బెయిల్ పై తిరుగుతున్నాడని పేర్కొన్నారు. ప్రముఖులతో దిగిన ఫోటోలతో ఇంస్టాగ్రామ్‌లో రిల్స్ చేస్తూ.. ప్రజలను భయభ్రంతులకు గురిచేసాడని తెలిపారు. నిందుతుల నుండి ఫోర్డ్ ఇండోవర్ కారు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

# పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి



**హనుమకొండ, అక్టోబర్08 (పీసీడబ్ల్యూ న్యూస్):** కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాల ని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన సమావేశం లో అధ్యక్షుడు డాక్టర్ వై రాంబాబు మాట్లాడారు. పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని, పార్ట్ టైం అధ్యాపకులు సరియైన జీతాలు పొందలేక అర్ధాకలితో ఆరు నెలల జీతాలు మాత్రమే పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెగ్యులర్ కాంట్రాక్ట్ అధ్యాపకులతో సమానంగా పని చేస్తున్నప్పటికీ అర్హతలు కలిగి ఉన్నప్పటికీ వేతనాలలో మాత్రం విచక్షణ ఉందని వాపోయారు. పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను యూనివర్సిటీ అధికారులు వీలైనంత త్వరగా పరిష్కరించాలని వీసి ఆచార్య ప్రతాప్ రెడ్డిని రిజిస్టార్ ఆచార్య వి రామచంద్రం కలిసి సమస్యలు ఏకరువు పెట్టగా మీ సమస్యలు పరిష్కరించడానికి మా వంతు ప్రయత్నం చేస్తారని అదేవిధంగా అధ్యాపకుల పదవి విరమణ వయస్సు రెగ్యులర్ కాంట్రాక్టు అధ్యాపకుల తో సమానంగా 65 సంవత్సరాల వరకు మీకు కూడా పొడిగింపు కొనసాగుతుందని హామీ ఇచ్చారని తెలిపారు. డాక్టర్ తిరునహరి శేషు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 12 విశ్వ విద్యాలయాలలో పని చేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించడానికి చొరవ చూపాలని కోరారు. పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్ట్ అధ్యాపకులుగా అప్గ్రేడ్ చేయాలని ఇది రొటీన్ గా జరిగే పని అయినప్పటికీ ప్రభుత్వం అధికారులు తమ ఆధీనంలో పెట్టుకొని రాష్ట్ర వ్యాప్త సమస్యగా చూపెట్టడానికి ప్రయత్నం చేస్తూ పార్ట్ టైం అధ్యాపకుల ను కన్వర్షన్ చేయకుండా ఆపుతున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ డాక్టర్ నరేందర్ నాయక్ డాక్టర్ శ్రీధర్, బూర డాక్టర్ నివాస్, డాక్టర్ ఎర్ర బొజ్జ రమేష్ పాల్గొన్నారు.

# సొసైటీ ఫర్ స్పీడ్ జస్టిస్ ఆధ్వర్యంలో సన్మానం...





**కరీంనగర్,అక్టోబర్08(పీసీడబ్ల్యూ న్యూస్):**స్థానిక జ్యోతి నగర్ లోని సీనియర్ న్యాయవాది కుసుంబ కృష్ణ రావు ఇంట్లో సొసైటీ ఫర్ స్పీడ్ జస్టిస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు కుసుంబ కృష్ణ రావు, తుమ్మెనపల్లి లక్ష్మణ్ రావు ఆధ్వర్యం లో ఇటీవల న్యాయ శాస్త్రం లో గోల్డ్ మెడల్ సాధించిన మనకొండూరు మండలము పచ్చునూరు గ్రామానికీ చెందిన కాసిరెడ్డి రోహన్ రెడ్డి కి, కరీంనగర్ కోర్టు లో లీగల్ రిపోర్టర్ గా జిల్లా అవోప వైస్ ప్రెసిడెంట్ గా, డిసిసి లీగల్ సెల్ మీడియా కన్వీనర్ గా పనిచేస్తున్న కొత్త ప్రకాశ్ కు, బార్ అసోసియేషన్ మాజీ ఈసి బెజ్జంకి శ్రీకాంత్ లకు శాలువ, బొకే లతో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అద్యక్షులు కుసుంబ కృష్ణ రావు మాట్లాడుతూ భవిష్యత్తు లో ఇంకా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తామని, అందుకు అందరి సహకారం, ప్రోత్సాహం అందించాలని కోరారు. సీనియర్ న్యాయవాదులు గంజి స్వరాజ్ బాబు, గడ్డం లక్ష్మణ్ , బార్ అసోసియేషన్ మాజీ అద్యక్షులు పీవీ రాజ్ కుమార్, పెంచాల ప్రభాకర్ రావు, ఎం సత్యనారాయణ, పెంచాల లక్ష్మణ్ రావు,రాచకొండ ప్రభాకర్, సిహెచ్ కిరణ్ కుమార్, వేణు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# జెడ్పీటిసి టికెట్టు తిరుపతన్నకే ఇవ్వాలంటూ ప్రత్యేక పూజలు..



**చిట్యాల, అక్టోబర్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో చింతలపల్లి హనుమాన్ టెంపుల్ లో చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి గారికి జెడ్పీటిసి టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు వారు మాట్లాడుతూ.అన్న ఆపదలో ఉన్నామంటే మన కుటుంబ సభ్యునిగా బంధువుగా మన దగ్గరికి వచ్చి మన సమస్య తెలుసుకుంటూ వెన్నంటి ఉండే వారని అన్నారు అన్నగారికి జెడ్పీటిసి టికెట్ ఇస్తే భారీ మెజార్టీతో గెలిపించి తీరుతామని కాంగ్రెస్ శ్రేణులు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకులు... జన్నే నరేష్ ( Ex భూపాలపల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి...) బుర్ర మల్లేష్ మొలుగూరి కుమార్ గుర్రపు అశోక్ తదితరులు పాల్గొన్నారు

# అపస్మారక స్థితిలో పడి ఉన్న వృద్ధ దంపతులు...


**- ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్స చేస్తున్న నేపథ్యంలో వృద్ధుడు మృతి...**



**గంగాధర సెప్టెంబర్ 8(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో గజ్జెల శంకరయ్య- లక్ష్మి దంపతులిద్దరూ తమ ఇంట్లో నిన్నటి రోజున అపస్మారక స్థితిలో పడి ఉన్నారని సమాచారం మేరకు 108 అంబులెన్స్ సహాయంతో కరీంనగర్ ఆసుపత్రికి తీసుకు వెళ్లి చికిత్స అందిస్తున్న క్రమంలోనే ఈరోజు శంకరయ్య మధ్యాహ్నం మృతి చెందాడు.లక్ష్మి చికిత్స పొందుతూ ఉంది.ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ శంకరయ్య మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని,శంకరయ్య మృతి పట్ల పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.



# నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు



**రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని**

**మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ సజావుగా జారీ చేయాలి**

**స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్**

**హన్మకొండ అక్టోబర్ 08(పిసిడబ్ల్యూ న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ ఎంపీటీసీ, జెడ్పీటిసి ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ అక్టోబర్ 9న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు ఎంపీటీసీ జడ్పీటిసి పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురించాలని అన్నారు. అక్టోబర్ 9 నుంచి అక్టోబర్ 11 వరకు ప్రతి రోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల ను



స్వీకరించాలని అన్నారు. ఎంపీటీసీ, జడ్పీటిసి స్థానాలకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద పూర్తి స్థాయి బందోబస్తు కల్పించాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 12 న సాయంత్రం 5 గంటల వరకు పూర్తి చేసి చెల్లుబాటైనా నామినేటెడ్ అభ్యర్థుల జాబితాను ప్రకటించాలని అన్నారు.అభ్యర్థుల జాబితా పై అప్పీళ్ళ కోసం అక్టోబర్ 13 సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉంటుందని, అక్టోబర్ 14 నాడు ఆపిళ్ళ పరిష్కరించాలని, నామినేషన్ల ఉపసంహరణ కు అక్టోబర్ 15 మధ్యాహ్నం మూడు గంటల వరకు గడువు ఉంటుందని, అదే రోజు పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయాలని అన్నారు.నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాల జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ జిల్లాకు సంబంధించి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల స్వీకరణ గురించిన వివరాలు వెల్లడిస్తూ జిల్లాలో మొదటి విడతలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల స్వీకరణకు అన్నీ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. జిల్లాలో మొదటి విడతలో ఆరు మండలాల్లో ఆరు జడ్పీటిసి స్థానాలకు, 67 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా సాగేవిధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలియజేయగా రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదుణి స్పందిస్తూ నామినేషన్ల స్వీకరణ, బందోబస్త్, తదితర అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి ప్రశాంతంగా సాగేవిధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జడ్పీ సీఈవో రవి, ఎంసీసీ నోడల్ అధికారి ఆత్మారామ్, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని**

**ఎంపీటీసీ, జెడ్పీటీసీ మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ సజావుగా జారీ చేయాలి**

**స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్**

**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్) :** స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ... ఎంపీటీసీ,జెడ్పీటిసి ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ అక్టోబర్ 9న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని అన్నారు.నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు ఎంపీటీసీ, జెడ్పీటిసి పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురించాలని అన్నారు. అక్టోబర్ 9 నుంచి అక్టోబర్ 11 వరకు ప్రతిరోజు ఉదయం 10-30 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లను



స్వీకరించాలని అన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు సంబంధిత రిటర్నింగ్ అధికారుల వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద పూర్తి స్థాయి బందోబస్తు కల్పించాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు, ఎన్నికలకు సంబంధించి ప్రతి అంశం పకడ్బందీగా జరగాలని అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... మొదటి విడతలో ఖమ్మం జిల్లాలో 149 ఎంపిటిసి, 10 జెడ్పిటిసి స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. రిటర్నింగ్ అధికారులకు, ఇతర సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిర్వహణకు నామినేషన్ కేంద్రాల వద్ద అవసరమైన భద్రత కల్పించామని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికలను నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఆర్ఓ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నామినేషన్ ల స్వీకరణ ఏర్పాట్లపై సమీక్షించారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ, ఎలక్టోరోల్ ప్రదర్శన, నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధి స్పష్టంగా తెలిసేలా మార్కింగ్, బందోబస్తు పై దిశానిర్దేశం చేశారు. నామినేషన్ కేంద్రాలలో వాల్ క్లాక్ ఏర్పాటు చేయాలని, నామినేషన్ ప్రక్రియను వీడియో గ్రఫీ చేయాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి సీరియల్ నెంబర్ వారీగా నామినేషన్లను పక్కాగా నమోదు చేయాలని అన్నారు. ప్రతి రోజు ఎన్ని నామినేషన్లు దాఖలు అవుతున్నాయో స్పష్టంగా వివరాలు నోటీసు బోర్డుపై ప్రదర్శించాలని కలెక్టర్ తెలిపారు. నివేదికలు నిర్ణీత సమయంలో సమర్పించాలన్నారు. ఏ దశలోనూ చిన్న పొరపాటు లేకుండా విధుల నిర్వహణ చేయాలని అన్నారు. జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డిఎల్పీవో విజయలక్ష్మి, జిల్లా నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడి మోడీ పాలన ప్రస్తుత పరిస్థితికి నిదర్శనం...

**• సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్.**



**పెద్దపల్లి,అక్టోబర్08(పీసీడబ్ల్యూ న్యూస్):** దేశ న్యాయ వ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయిపై సనాతన ధర్మం ముసుగులో జరిగిన మనువాద దాడినీ సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటి పార్టీ పెద్దపెల్లి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది.ఈ దాడి దేశ న్యాయ వ్యవస్థ చరిత్రలో ఒక చీకటి రోజు.భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థ స్వతంత్రత,లౌకిక ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగానే పార్టీ భావిస్తుంది. ఈ దేశంలో దళితులకు అత్యున్నత పదవులు దక్కుతున్నప్పటికీ,ఆధిపత్య కులాల నుండి అవమానాలు మాత్రం తప్పడం లేదు.దీనికి ప్రత్యక్ష సాక్ష్యమే జస్టిస్ బి.ఆర్.గవాయిపై దాడి.జస్టిస్ బి.ఆర్.గవాయికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుంది. ప్రజలంతా ఈ చర్యను తీవ్రంగా ఖండించాలి జస్టిస్ బి.ఆర్ గావాయి పై జరిగిన దాడిని గమనించాలి. సనాతన ధర్మం ముసుగులో జరుగుతున్న ఇటువంటి అమానవీయ దాడులను ప్రజలంతా పోరాటాల ద్వారా ఎదుర్కోవాలని పిలుపునిస్తున్నాము.

# కాంట్రాక్ట్ కార్మికులు అంటే అంత అలుసా..?

**• లాభాల వాటా చెల్లించడానికి ఇంతగా ఆలస్యం ఎందుకు?**

**• చైర్మన్ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డివిజన్ స్థాయి అధికారులు.**



**గోదావరిఖని,అక్టోబర్08(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ, ఆధ్వర్యంలో ఆర్ జీవన్ పర్సనల్ మేనేజర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ఆర్భాటంగా ప్రకటించిన లాభాల వాటా 5500 నేటికీ కాంట్రాక్ట్ కార్మికులకు అందలేదు. ఆర్ జీవన్ సి ఎస్ పి రైల్వే సైడింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు వెంటనే లాభాల వాటా చెల్లించాలని కోరుతూ పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి గారికి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులు అంటే సింగరేణి యాజమాన్యం అత్యంత చులకనగా చూస్తున్న పరిస్థితి ఉన్నది. 800 కోట్లకు పైగా లాభాల వాటాను పర్మినెంట్ కార్మికులకు గత నెల 30న చెల్లించి, కాంట్రాక్ట్ కార్మికులకు కేవలం 15 కోట్లకు పైగా ఇవ్వడంలో మాత్రం నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నది. దసరా సందర్భంగా వస్తాయనకున్న లాభాల వాటా నేటికీ అందకపోవడం సింగరేణి యాజమాన్యం డివిజన్ స్థాయి అధికారుల పనితీరుకు అద్దం పడుతున్నది. కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను అవమానపరుస్తుంది. సింగరేణి యాజమాన్యం ఇప్పటికైనా ప్రతి కాంట్రాక్టు కార్మికుడికి తక్షణమే ప్రభుత్వం ప్రకటించిన 5500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు.

# "పర్ణశాలల పండుగ" వెయ్యేండ్ల మహోత్సవము

- లోక రక్షకుడు "యాషువ మెస్సీయ" జన్మదినం
- పరిశుద్ధ గ్రంథంలో 359 సార్లు వ్రాయబడిన గొప్ప పండుగ
- ప్రవక్తలు, మెస్సీయ, శిష్యులు, అపోస్తులలు ఆచరించిన పండుగ
- బైబిల్ గ్రంధాన్ని ఆచరించే ప్రతిఒక్కరూ చేయవలసిన పండుగ
- నేషనల్ బైబిల్ కాన్ఫరెన్స్ వ్యవస్థాపకులు, బిషప్, ప్రొఫెసర్, డాక్టర్ ఎస్ జాన్ రాజ్, యావె సమాజ ప్రార్ధన మందిర పాస్టర్ పాలడుగు రత్నపాల్











**మహబూబాబాద్, అక్టోబర్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్) :** లోక రక్షకుడు యాషువ మెస్సీయ జన్మదినమే పర్ణశాలల పండుగని, "పర్ణశాలల పండుగ" వెయ్యేండ్ల మహోత్సవము అని నేషనల్ బైబిల్ కాన్ఫరెన్స్ వ్యవస్థాపకులు, బిషప్, ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ జాన్ రాజ్, యావె సమాజ ప్రార్ధన మందిర పాస్టర్ పాలడుగు రత్నపాల్ లు అన్నారు. యాషువ మెస్సీయ జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం మహబూబాబాద్ జిల్లా, డోర్నకల్ పట్టణంలోని బిషప్ అజరయ్య తండ్రి గారి పంక్షన్ హాల్లో "పర్ణశాలల పండుగ" మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా... బిషప్ డాక్టర్ జాన్ రాజ్, పాస్టర్ రత్నపాల్ లు మాట్లాడుతూ.. పాప పరిహారార్థమై మానవులు చేసిన పాపాలను తొలగించి, సత్యమును గూర్చి సాక్ష్య మిచ్చుటకే యాషువ మెస్సీయ ఈ లోకములో జన్మించెనని తెలిపారు. ఆయన జన్మదినాన్ని గుర్తుచేసుకొని ఆచరించడమే పర్ణశాలల పండుగ పరమార్థం అన్నారు. నమ్మినవారు ధన్యులు వారిదే పరలోక రాజ్యం అన్నారు. ఈ పర్ణశాలల పండుగ పరిశుద్ధ గ్రంథంలో బైబిల్ క్యాలెండర్ ప్రకారం 7వ నెల ఏతనీము 15వ తేదీన పుట్టాడని, దానినే పర్ణశాలల పండుగ అంటారని తెలిపారు. బైబిలంతటిలో ప్రవక్తలు, యాషువ మెస్సీయ, శిష్యులు, అపోస్తులలు ఈ పండుగను అనుసరిస్తూ ఆచరించారని పేర్కొన్నారు. ఇది 8 దినములు ఉత్సవముతో కూడిన పర్ణశాలల పండుగని, ఇది దేవుని ప్రజలైన ఇశ్రాయేలీయుల ఆచారమన్నారు. పర్ణశాలల పండుగ గూర్చి బైబిల్ అంతటిలో 359 సార్లు గొప్పగా వ్రాయబడిందని, ఇది సెప్టెంబర్-అక్టోబర్లో వచ్చే పౌర్ణమికి దగ్గరగా ఉంటుందని తెలిపారు. పర్ణశాలల మహోత్సవాలలో 613 ఆజ్ఞలు 8 రోజులలో కుటుంబ సమేతంగా ఆచరించాల్సిన పండుగన్నారు. బైబిల్ పండుగలు, (సబ్బాత్) విశ్రాంతిదినం. నెలపొడుపు దినం, ధర్మశాస్త్రము అనుసరించేవారు మాత్రమే పరలోక రాజ్యానికి వారసులని స్పష్టం చేశారు. ధర్మశాస్త్రము కొట్టివేయబడలేదు, సబ్బాత్ నిజమైన ఆరాధన అని తెలియజేశారు. కానీ బైబిల్ లో లేని పండుగలు, దినాలు, సంఘాలను సృష్టించి, మానవ కల్పిత ఆచారాలను గ్రహించక అబద్ధబోదను ఆచరిస్తున్నారని, ప్రకటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశుద్ధ గ్రంథమైన బైబిల్ ను ప్రామాణికంగా తీసుకొని క్షేత్రస్థాయిలో నిశిత పరిశీలన చేసి అత్యంత భక్తిశ్రద్ధలతో సత్యమైన వాక్యాన్ని గ్రహించి ఆచరించాలని విజ్ఞప్తి చేశారు. భక్తి శ్రద్దలతో విశ్వాసులు పాటలు పాడి పరమతండ్రిని కొనియాడారు. యువకులు, చిన్నారులు నృత్యాలు కోలాటాలతో ఎంతో ఆనందింపజేశారు. పండుగను పురస్కరించుకుని రాంపురం, వరంగల్, హైదరాబాద్, పైనంపల్లి, ఖమ్మం పట్టణం నుండి సుమారు 250మంది విశ్వాసులు పాల్గొన్నారు. పండుగ సందర్భంగా నిర్వహించిన బైబిల్ క్విజ్ లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఆచారం ప్రకారం వృద్ధులు, అనాదలు, విధవరాండ్రులకు చీరలు, దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం సువార్త సహకారులు, సంఘ పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ పర్ణశాలల పండుగ మహోత్సవంలో బొజ్జ వివేక్, మోదుగు మోసే, వడ్లముడి ప్రశాంత్, పౌలు (రూప్ లాల్), బాసింగు ప్రసాద్, అంబోజి జీవరత్నం, డాక్టర్ పాలడుగు జీవన్, యాలాద్రి, కొరకొప్పుల డేవిడ్, వంగూరి ఏలీయా, కుక్కల సామేలు, వి. సామేలు, దానియేలు, సమూయేల్ రాజ్, హానోక్, హైజక్, బి వెంకన్న, ఏబెలు, శ్రీకాంత్, పాలడుగు అనిత, కొరకొప్పుల సునీత, రిబ్కా, రూతు, స్వరూప, సుజాత, కళమ్మ, పుష్పమ్మ, ఎస్తేరు, వంగూరి సౌజన్య, ప్రభావతి, ప్రశాంతి, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్స్ బాధలు పట్టవా.....! రేవంత్ రెడ్డి సాబ్...

- 9 నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్న గెస్ట్ ఫ్యాకల్టీ

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08 (పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా వికారాబాద్ లో 9 నెలలుగా జీతాలు రాక ఇంటర్ కళాశాలల గెస్ట్ లెక్చరర్స్ ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోకపోవడం దుర్మార్గం. బతుకమ్మ, దసరా పండుగలు కూడా జరుపుకోకుండా లెక్చరర్లు పస్తులు ఉండేలా చేసిన పాపం ఈ పాపిష్టి కాంగ్రెస్ ప్రభుత్వానిది.నెలల తరబడి జీతాలు పెండింగ్ లో ఉంటే వారి బతుకు ఎలా సాగుతుంది, కుటుంబ పోషణ ఎలా జరుగుతుంది.అధికారులను కలిసి ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం లేకపోవడంతో, ఓపిక నశించి కళాశాలకు వెళ్లకూడదని నిర్ణయించుకున్నారు.లెక్చరర్లు కళాశాలలకు వెళ్లకుంటే విద్యార్థులకు పాఠాలు ఎవరు చెబుతారు? సిలబస్ ను ఎవరు పూర్తి చేస్తారు?మీ నిర్లక్ష్యం వల్ల లెక్చరర్లే కాదు, విద్యార్థులు నష్టపోవాల్సి వస్తున్నది.పాఠాలు చెప్పే గురువులకే గౌరవం ఇవ్వని ప్రభుత్వం..ఇక విద్యార్థుల భవిష్యత్తు గురించి ఎలా ఆలోచిస్తుంది?సీఎం సొంత జిల్లాలోనే పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే, రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లోని గెస్ట్ లెక్చరర్ల వేతనాల పరిస్థితి ఇంకెంత దారుణమో ఊహించుకోవచ్చు. రేవంత్ రెడ్డి సాబ్ కోతలు కోయడం ఆపేసి, ఉద్యోగులకు జీతాలు చెల్లించడంపై దృష్టి సారించండి.మీ సొంత జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఇంటర్ కళాశాలల గెస్ట్ లెక్చరర్ల వేతనాలు వెంటనే విడుదల చేసి, మీ పరువు కాపాడుకోండి.

## యువత మాదక ద్రవ్యాలకు దూరం ఉండాలి




**హనుమకొండ, అక్టోబర్08(పీసీడబ్ల్యూ న్యూస్):** బుధవారం ఉదయం 11:45 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు వరంగల్ నగర పోలీసులు కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు జాగృతి పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సుబేదారి పోలీస్ స్టేషన్ ఎస్ ఐ. ఫణి విద్యార్థులతో మాట్లాడి యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా మరియు ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గంజాయి అమ్మిన లేదా సేవించిన వారిపై సమాచారం ఇవ్వడానికి 8712584473 అనే మొబైల్ నంబర్కి తెలియ జేయాలని సూచించారు. అలాగే విద్య ప్రాముఖ్యత, ర్యాగింగ్ నిషేధం, రోడ్డు ప్రమాదాల నివారణ, డయల్ 100 సేవలు, షీ టీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, ఆన్లైన్ బెట్టింగ్స్, మరియు సైబర్ క్రైమ్స్ గురించి వివరంగా తెలియజేశారు. సైబర్ నేరాల గురించి సమాచారం ఇవ్వడానికి సైబర్ హెల్ప్లైన్ నంబర్ 1930 ఉపయోగించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాగృతి పోలీస్ కళా బృందం పాడిన పాటలు అందరినీ ఆలోచనలో ముంచాయి. కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులు మత్తు పదార్థాలు మరియు డ్రగ్స్ నుండి దూరంగా ఉంటామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ జ్యోతి, అధ్యాపక బృందం, బ్లూ కోట్ కానిస్టేబుల్ అధికారులు, కళా బృందం ఇంచార్జి విమెన్ ఏ ఎస్ ఐ నాగమణి, సభ్యులు హెచ్ సి ఎస్ విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, పి సి ఎస్ పూల్ సింగ్, హెచ్ జి ఎస్ శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజు, చిరంజీవి మరియు సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్‌పై సనాతన ధర్మం పేరుతో అరాచక శక్తుల దాడి

- నిందితుడు రాకేష్ కిషోర్ న్యాయవాద సభ్యత్వాన్ని శాశ్వతంగా రద్దు చేయాలి.
- ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం న్యాయవాది రాకేష్ కిషోర్ పై కఠినంగా చర్యలు తీసుకోవాలి
- ఆల్ ఇండియా సమతా సైనిక్
- తెలంగాణ రాష్ట్ర శాఖ డిమాండ్










**సంగారెడ్డి జిల్లా,అక్టోబర్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఇటీవల ఢిల్లీలోని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై ఆర్ ఎస్ ఎస్ ముసుగులో ఉన్న అరాచక న్యాయవాది రాకేష్ కిషోర్ తన బూటు విసిరి దాడికి పాల్పడినాడని ఇది ఆర్ఎస్ఎస్ పథకం ప్రకారం చేసిన దాడి అని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర పక్షాన తీవ్రంగా విమర్శించింది.. ఈ ఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలందరికీ బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య ,రాష్ట్ర ఉపాధ్యక్షులు దళితరత్న డా.ఏర్పుల శ్రీనివాస్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దళిత రత్న డా.బుర్రి వెంకన్న, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దళిత రత్న డా.కాసాల అంబదాస్ ఇరువురు పత్రిక ముఖంగా డిమాండ్ చేశారు, బుధవారం వీరి ఇరువురు మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు న్యాయవాది రాకేష్ కిషోర్ ఆర్ఎస్ఎస్ సనాతన ధర్మం ముసుగులో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోనే సీజేఐపై భౌతిక దాడి కి పాల్పడటం దేశ చరిత్రలోనే చీకటి రోజు అన్నారు,అత్యున్నత న్యాయస్థానాలలో కూడా ఆర్ఎస్ఎస్ మూక దాడులు ఆగట్లేదన్నారు, భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి అనేక కీలక తీర్పులు ఇచ్చే జస్టిస్ గవాయ్ దళితుడు కావడం వల్లే ఈ వివక్షకు ఒడి కడుతున్నారని ఈ ఉదాంతాన్ని వీరు ఇరువురు తీవ్రంగా ఖండిస్తూ అట్టడుగు వర్గాలు అత్యంత స్థానాల్లో ఉండటాన్ని ఆర్ఎస్ఎస్ బిజెపి జీర్ణించుకోలేవన్నారు, సనాతన ధర్మాన్ని వ్యతిరేకిస్తే ఎవరికైనా ఈ గతి పడుతుందంటూ న్యాయవాది రాకేష్ కిషోర్ ప్రధాన న్యాయమూర్తి పై బెదిరింపులకు పాల్పడ్డాడని చెప్పారు, సనాతన ధర్మం గురించి వాదించండి చర్చించండి అని జస్టిస్ గవాయి పేర్కొన్నప్పటికీ భౌతిక దాడికి పాల్పడటం హేయమైన చర్య అన్నారు, మన రాష్ట్రంలో గత కొన్ని రోజుల క్రిందట సిద్ధిపేట లో ఇద్దరు ఆర్ఎస్ఎస్ ముసుగులో ఉన్న న్యాయవాదులు సామాజిక మాధ్యమాలలో జస్టిస్ గవాయిపై అనుచిత వ్యాఖ్యలు కించపరచడం చేయడం జరిగిందన్నారు, దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ వెనుకాల ఉన్న లాయర్లందరూ జస్టిస్ గవాయ్ ఎడల ఈ వైఖరి కలిగి ఉన్నారంటానికి ఈ దాడి నిదర్శనం అన్నారు, జస్టిస్ గవాయి పై దాడి కేవలం ఒక వ్యక్తి మాత్రమే చేసింది కాదన్నారు, అది ప్లాన్ ప్రకారం ఆర్ఎస్ఎస్ ముసుగులో జరుగుతున్న భౌతిక దాడులన్నారు సీజే ఐ పై దాడి భారత రాజ్యాంగం, న్యాయవ్యవస్థ పై జరిగిన దాడిగా పరిగణిస్తూ తీవ్రంగా ఖండిస్తూ ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ (ఏఐఎస్ ఎస్ డి) నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు, తక్షణమే సుప్రీంకోర్టు న్యాయవాది రాకేష్ కిషోర్ బార్ కౌన్సిల్ సభ్యత్వం రద్దు చేయాలని అతనిపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని,డిమాండ్ చేస్తుందన్నారు, ఈ దాడికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. దేశ ప్రజల మెదడులో విద్వేషాలను నింపుతున్న ఆర్ఎస్ఎస్ విష సంస్కృతి వల్లే ఈ భౌతిక దాడులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ ఘటనను దేశంలోని ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని ఆయన కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి

- సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంమల్కాపూర్ గ్రామ శివారులోని గోకుల్ ఫంక్షన్ హాల్ లో కొండాపూర్ మండలం మల్లేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జగదీశ్వర్ శివాలీల అనుచరులతో కలసి సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్. ఈ సందర్భంగాఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.అధికార మదంతో కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేస్తామని, పార్టీ మారే విధంగా చేస్తున్నారని మండిపడ్డారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు ,420 హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యిందని విమర్శించారు.కాంగ్రెస్ వైఫల్యాలను, కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజల వద్దకు తీసుకెళ్లాలి తామే అభ్యర్థులమని ప్రతి ఒక్కరూ కృషి చేసి,నాలుగు మండలలో ఎంపీటీసీ లు,జడ్పీటీసీ లు స్థానాలు గెలుచుకోవాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే గారు సూచించారు.కలిసి ఉంటే నిలిచి ఉంటాం, విడిపోతే పడిపోతాం అని అన్నారు...రాష్ట్రం మొత్తం మళ్ళీ కేసీఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు.మొదటి కేబినెట్ సమావేశంలోనే కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు చట్టబద్ధత కల్పిస్తామని రాహుల్ గాంధీ అన్నారు. ఇప్పటి వరకు 30కి పైగా కేబినెట్ సమావేశాలు జరిగినా ఆ ఊసే లేదని విమర్శించారు.తమ్ముళ్లు, చెల్లెళ్ల ఆశలపై కాంగ్రెస్ నీళ్లు చల్లింది. 2 లక్షల ఉద్యోగాల హామీ బాకీ. నెలకు ?4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి, 22 నెలలుగా ప్రతి నిరుద్యోగికి వేలల్లో బాకీ పడింది. ఈ మోసానికి కాంగ్రెస్ ఏం సమాధానం చెప్తుంది?" చింతా ప్రభాకర్ ప్రశ్నించారు.మహాలక్ష్మి పథకం పేరుతో ఆడబిడ్డలను ఇంత దారుణంగా మోసం చేసిన ప్రభుత్వం మరొకటి లేదు. నెలకు ?2,500 ఇస్తామని చెప్పి, ఈ రోజుకు ఒక్కో మహిళకు దాదాపు ?55,000 బాకీ పెట్టారు. ఈ ప్రభుత్వం వచ్చాక పెళ్లైన 8 లక్షల మంది ఆడబిడ్డలకు 8 లక్షల తులాల బంగారం బాకీ. ఇది నయవంచన కాదా?" అని చింతా ప్రభాకర్ గారు మండిపడ్డారు.వృద్ధులు, వితంతువుల ఉసురు ఈ ప్రభుత్వానికి తగలకుండా పోదు. నెలకు 4,000 పెన్షన్ ఇస్తామని చెప్పి, 22 నెలలుగా ఒక్కొక్కరికి ?44,000 బాకీ పడ్డారు. దివ్యాంగుల విషయంలో మరీ దారుణం. నెలకు ?6,000 ఇస్తామని హామీ ఇచ్చి, కేసీఆర్ పెంచిన ?4,000 మాత్రమే ఇస్తున్నారు. అంటే ప్రతి నెలా ?2,000 కోత పెడుతూ, ఒక్కో దివ్యాంగుడికి 44,000 బాకీ ఉన్నారు" అని చింతా ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థినులకు స్కూటీలు, యువతకు ?5 లక్షల విద్యా భరోసా కార్డులు, ఆటో అన్నలకు 24,000.. అన్నీ బాకీలే. గృహజ్యోతి పథకం కూడా సరిగా అమలు కావడం లేదు. ఈ మోసాలన్నింటినీ ప్రజల ముందు ఎండగడతాం" అని చింత ప్రభాకర్ స్పష్టం చేశారు.కార్యక్రమంలో మాజీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, రాష్ట్ర నాయకులు ముఖీమ్, డా.శ్రీహరి, పాండు రంగం, మండల పార్టీ అధ్యక్షులు విటల్, శ్రీధర్ రెడ్డి, రాందాస్,కొండల్ రెడ్డి, మనోహర్ గౌడ్, మల్ల గౌడ్, రుక్మోదిన్, ప్రేమ నందం, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌గా నన్ను ఆశీర్వదిస్తే - గ్రామాభివృద్ధికి అంకితం అవుతా!

**కురవి గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ రేసులో గుగులోత్ నవీన్ నాయక్**



**మహబూబాబాద్ జిల్లా,అక్టోబర్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** కురవి గ్రామానికి చెందిన గుగులోత్ నవీన్ నాయక్ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కురవి గ్రామ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ సందర్భంగా నవీన్ నాయక్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు నాపై విశ్వాసం ఉంచి సర్పంచ్‌గా ఆశీర్వదిస్తే, కురవి గ్రామ అభివృద్ధికి నా జీవితాన్ని అంకితం చేస్తానని, నేను పార్టీ కోసం ఎన్నో కష్టాలు పడిన, కేసులు ఎదుర్కొన్న ప్రస్తుతం కాంగ్రెస్ కార్యకర్త నుండి నాయకుడు స్థాయిలో ఉన్నాను మీరు ఆశీర్వదించితే సర్పంచ్ అవుతానన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నో కార్యక్రమాలు చేసిన గుగులోత్ నవీన్, గ్రామస్థాయిలో అనేక ప్రజా సమస్యలపై పోరాటాలు చేశారు. ఎస్టీ రిజర్వేషన్ ఉంటే, ఆయన పక్కా పోటీదారుగా నిలుస్తారని గ్రామ కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. **గుగులోత్ నవీన్ నాయక్ పాల్గొన్న ముఖ్యమైన ఉద్యమాలు:** ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతుగా నిలబడ్డారు, కాంగ్రెస్ కార్యకర్త హత్యకు న్యాయం చేయాలంటూ భారీ రాస్తారోకో చేశారు, రాహుల్ గాంధీ

# ఎంపీటీసీ అభ్యర్థులపై సమావేశం...



**ములుగు,అక్టోబర్08(పీసీడబ్ల్యూ న్యూస్):** మంత్రివర్యులు ధనసరి అనసూయ సీత గారి ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ బృందం సూచనల మేరకు... రానున్న స్థానిక ఎన్నికలను ఉద్దేశించి రామన్నగూడెం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసిన మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరు బాలరాజు...ఎన్నికల సమరానికి సిద్ధం,గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. తెరాస పార్టీ వీడి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమాల పట్ల ఆకర్షితులై కోయగూడ ఎల్లాపూర్ మాజీ సర్పంచ్ పాడియా మోహన్ గారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్, గ్రామ కమిటీ అధ్యక్షులు గార మహేష్,బద్ది మహేందర్,మాజీ ఎంపీటీసీ కోడి గోపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్ది రాజు కుమార్, గద్దల సత్యనారాయణ, గాలిబ్, మహేష్, శ్రీకాంత్, నరేష్, భాస్కర్, సృజన్, ప్రశాంత్, స్వామి, రాంబాబు, రమేష్, నర్సయ్య, ఆదినారాయణ, ఇస్తారీ, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు...

# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి



**ఏటూరునాగారం ,అక్టోబర్ 8 (పీసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు గారి ఆదేశాల మేరకు ఏటూరునాగారం మండల కేంద్రంలోని 4వ వార్డ్ లోని ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ బోగస్ బాకీ కార్డు గురించి వివరిస్తూ రేవంత్ రెడ్డి చేస్తున్న తుగ్లక్ పాలనపై ప్రభుత్వ విధానాలపై అమలు కానీ ఆరు గ్యారంటీలు 420 అబద్ధపు హామీలను వివరిస్తూ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తామన్నారు కెసిఆర్ పాలనలో అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు జరిగాయని మళ్లీ కెసిఆర్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారు ఈ యొక్క కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ దేపాక మల్లమ్మ వావిలాల ముత్తయ్య వావిలాల పోశయ్య వావిలాల రాంబాబు మందపల్లి చంద్రయ్య బట్ట కొమురయ్య దేపాక శ్రీరామ్ ఏంపెల్లి రాజు వావిలాల రామ్ నర్సయ్య వావిలాల కిషోర్ మామిడి నరసింగరావు దేపాక సాగర్ దేపాక సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# ఇందిరానగర్ బస్ స్టాప్ పర్ణశాల వద్దకు మార్పు

- ఇకనుండి పర్ణశాల వద్దనే బస్సులు ఆగును
- ట్రాఫిక్ ఇబ్బంది వల్లనే బస్ స్టాప్ మార్పు
- ఖమ్మం రీజినల్ మేనేజర్ సరి రాం, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ట్రాఫిక్ ఇబ్బంది వల్ల ప్రజల విజ్ఞప్తి మేరకు ఇందిరానగర్ బస్ స్టాప్ ను కొద్దిగా ముందుకు జరిపి పర్ణశాల వద్ద బస్ స్టాప్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ సరి రాం, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైరా, తల్లాడ, భద్రాచలం, సత్తుపల్లి వైపు వెళ్లే మార్గంలో ఖమ్మం నగరంలోని మమత రోడ్డు దగ్గర ఉన్న ఇందిరానగర్ స్టాప్ లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఉన్న కారణంగా మూడు రోడ్ల కూడలి వల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని గుర్తించి, ప్రజల విజ్ఞప్తి మేరకు ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ సరి రాం, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు ఇందిరానగర్ బస్ స్టాప్ లోని ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఖమ్మం ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య, ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్, ట్రాఫిక్ సిఐ నాయుడుతో కలిసి ఇప్పటివరకు ఉన్న ఇందిరానగర్ బస్ స్టాప్ ను కొంచెం ముందుకు ఉన్న పర్ణశాల రామాలయం వద్దకు మార్చుటకు పరిశీలనలు చేశారు. ఇకనుండి బస్సులన్నియు పర్ణశాల వద్దనే ఆగునని దీనికి ప్రజలు సహకరించి పర్ణశాల స్టాప్ వద్దకు రాగలరని వారు ప్రకటనలో తెలియజేశారు.

# కిసాన్ పరివార్ టీం ఆర్థిక సహాయం అందజేత

- రూప్లా నాయక్ తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి.
- కిసాన్ పరివార్ నానావత్ భూపాల్ నాయక్





**మహబూబాద్ జిల్లా సీరోల్ అక్టోబర్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని రూప్లా నాయక్ తండాలో అతి చిన్న వయసులోనే ఇస్లావత్ రవీందర్ మృతి చెందడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రముఖ పారిశ్రామికవేత్త యువ దళపతి నానావత్ భూపాల్ నాయక్ రవీందర్ మృతికి వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలియజేశారు. విదేశాల్లో ఉండడం వలన రాలేకపోయానని,కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించారు. ఆర్థిక సహాయంగా సీరోల్ మండల ఇంచార్జ్ బానోత్ విష్ణు నాయక్,జిల్లా కో-ఆర్డినేటర్ హరిబాబు,కిసాన్ పరివార్ టీం సభ్యుల చేతుల మీదుగా 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుడు రవీందర్ కు భార్య నీతూ ఒక పాప (2),బాబు (4) సంవత్సరాలు,తల్లి ఉన్నారు. అతి చిన్న వయసులోనే రవీందర్ మృతి చెందడంతో దిక్కులేని అనాథులుగా పిల్లలు మారారని తండావాసులు బోరునా ఏడ్చారు. ఆ కుటుంబం ఆర్థికంగా చాలా వెనుకబడి ఉందని తండావాసులు తెలిపారు. కిసాన్ పరివార్ టీం సభ్యులు మృతుడు ఇస్లావత్ రవీందర్ పాడేను మోసి అంత్యక్రియలు జరిగే చివరి వరకు ఉండి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. ఈ విషాద కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ విష్ణు నాయక్, హరిబాబు,అశోక్, రామ్మూర్తి నాయక్,మూడవత్ రవి, వెంకటరమణ, బానోత్ శంకర్ నాయక్, యుగేందర్,మహేష్,గ్రామ పెద్ద మనుషులు, తేజావత్ బొజ్జ నాయక్, రామచంద్రనాయక్, వినోద్ నాయక్,మనోహర్, దశరథ్ ,అజ్మీరా కృష్ణ, జితేందర్ ప్రసాద్, గ్రామ యువ నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయడంకా మోగిస్తుంది

- బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర
- 22 నెలల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం 10 ఏండ్లు వెనక్కి పోయింది
- ప్రతిపక్ష, జర్నలిస్టులపై కాంగ్రెస్ పెట్టె అక్రమ కేసులకు భయపడవద్దు





**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఎన్నికలు ఎప్పుడు జరిగినా, ఏ రూపంలో వచ్చినా కూడా బీఆర్ఎస్ సిద్ధమేనని, విజయఢంకా మోగించడం తథ్యమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఖమ్మంలో బుధవారం ఖమ్మంలోని సప్తపది ఫంక్షన్ హాలులో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ... గ్రామ రాజకీయాలను శాసించే స్థానిక సంస్థల ఎన్నికలు చాలా ముఖ్యమైనవని, ఇవి నాయకులకు ఆక్సిజన్ వంటివని అన్నారు. 22 నెలల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడి రాష్ట్రం 10 ఏండ్లు వెనక్కి పోయిందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చాక, తెలంగాణ రాష్ట్ర సాధన రథసారథి మన నాయకులు కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాక గొప్పగా చక్కదిద్దుతారన్నారు. కాంగ్రెస్ నాయకులు అలవికాని 420 హామీలిచ్చి, వాటిని అమలు చేయకుండా, ప్రతిపక్ష నాయకులు, పాత్రికేయులపై అక్రమంగా కేసులు పెడుతూ "డైవర్షన్ పాలిటిక్స్"కు పాల్పడుతున్నారని ఎంపీ రవిచంద్ర తూర్పారబట్టారు. ప్రజలు ఛీత్కరించుకుంటుండడంతో దిక్కుతోచని పాలకులు తమలో తాము గొడవలు పెట్టుకుంటూ మరింత పల్చనవుతున్నారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. అధికార పక్షం నాయకుల ప్రోద్భలంతో కేసులు బనాయిస్తున్నా భయపడవద్దని, ఖమ్మం జిల్లా పోరాటాల ఖిల్లా అని, మన నాయకులు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులపై కూడా కేసులు పెట్టడం జరిగిందన్నారు. సీనియర్ జర్నలిస్టు సాంబశివ రావుపై కేసు పెడితే పాత్రికేయులందరూ ఐకమత్యాన్ని చాటి చెప్పి ఆయనకు బాసటగా నిలిచారని ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. అదే సంఘటిత శక్తిని మనమందరం కూడా ప్రదర్శిస్తూ సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల అధికార పార్టీ నుంచి రాష్ట్రమంతటా కూడా బీఆర్ఎస్ లోకి బాగా వలసలు పెరిగిపోయాయని, ఒక నెల రోజులు మనమందరం కష్టపడితే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయఢంకా మోగించడం ఖాయమన్నారు. పంచాయతీ ఎన్నికలలో పట్టణాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ఆ తర్వాత జరిగే మునిసిపల్ ఎన్నికలలో గ్రామాల నాయకులు పరస్పర సహకారం, సమన్వయంతో పని చేయడం ద్వారా ఘన విజయాలు నమోదు చేద్దామని ఎంపీ రవిచంద్ర చెప్పారు. తద్వారా ఖమ్మం జిల్లా రాజకీయ చిత్రపటాన్ని మార్చేయడంతో పాటు రాష్ట్రంలో పెనుమార్పునకు బాటవేద్దామని, 2028 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఘన విజయం చేకూర్చి కేసీఆర్ ను తిరిగి ముఖ్యమంత్రిని చేద్దామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, బానోతు చంద్రావతి, జేడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్, ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, పార్టీ నాయకులు ఉప్పల వెంకటరమణ, బొమ్మెర రాంమూర్తి, బిచ్చాల తిరుమలరావు, బెల్లం వేణుగోపాల్, బానోతు మంజుల, కట్టా అజయ్ కుమార్, గిరిబాబు, కట్టా కృష్ణార్జునరావు ప్రసంగించారు.

# సర్పంచ్ బరిలో నేరెళ్ల ఓదెలు...

**ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ఎన్నో పోరాటాలు చేశాను.**

**ప్రజలు ఆశీర్వదిస్తే ఒక సేవకుడిగా పని చేస్తా...**



**చిట్యాల, అక్టోబర్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం నవాబుపేట గ్రామానికి చెందిన . ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు నేరెళ్ల ఓదెలు గ్రామ ప్రజల సహకారంతో సర్పంచ్ ఎన్నికల బరిలో పోటీ చేయనున్నట్లు తెలిపారునాకు రాజకీయ అనుభవం ఉంది ప్రశ్నించే తత్వం ఉంది అని 2017 సంవత్సరము లో నవాబుపేట గ్రామానికి ఆర్టిసి బస్సు కావాలని పరకాల బస్సు డిపో మేనేజర్ దగ్గరికి పోయి మూడు రోజులు తిరిగి ఎమ్మార్పీఎస్ ద్వారా నేను ఒక దరఖాస్తు చేయగా వెంటనే పరకాల డిపో మేనేజర్ నవాబుపేట సుబ్బక్కపల్లె సోమనపల్లి టేకుమట్ల వరకు బస్సు పంపడం జరిగిందని అన్నారు నన్ను నవాబుపేట గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే భారీ మెజారిటీతో విజయం సాధిస్తానని అన్నారు

# అక్రమ మొరం దందా..

**ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య.**



**చిట్యాల అక్టోబర్ 8 (పీసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలంలోని నవాబ్ పేట గ్రామ శివారులో .గుట్టల్లో అక్రమ మొరం దందా నడుస్తుందని ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య అన్నారు ఈ సందర్భంగా ఆయన అక్రమంగా మొరం తవ్వుతున్న గుట్టలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సహజ సిద్ధంగా ఏర్పడిన గుట్టలను కొంతమంది వారి అక్రమ సంపాదన కోసం మట్టి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని, ఈ దందా ఇలాగే కొనసాగితే పర్యావరణం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత తతంగం జరుగుతున్న సంబందిత అధికారులు పట్టించుకోవడం లేదని, ఇకనైనా జిల్లా అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు


# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి బాకీ కార్డుల ప్రచారం



**కన్నాయిగూడెం,అక్టోబర్ 8 (పీసిడబ్ల్యూ న్యూస్):** కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామంలో విస్తృత్తంగా పర్యటించి 22 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయడంలో విఫలం అయిందని ఏద్దేవా చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు అర్ధం అయ్యేలా కాంగ్రెస్ బాకీ కార్డు ని వివరిస్తూ రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెంప చెల్లుమనేలా ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ మద్దతు తెలపాలని కోరుతూ ప్రచారం నిర్వహించిన బుట్టాయిగూడెం గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సునారికాని సుధాకర్ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బాకీ కార్డు ప్రచారం

**- కొండాయి గ్రామ మాజీ సర్పంచ్ సారాలమ్మ ప్రధాన పూజారి కాక వెంకటేశ్వర్లు**



**ఏటూరునాగారం ,అక్టోబర్ 8 (పీసిడబ్ల్యూ న్యూస్):** ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామంలో విస్తృత్తంగా పర్యటించి 22 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయడంలో విఫలం అయిందని ఏద్దేవా చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు అర్ధం అయ్యేలా కాంగ్రెస్ బాకీ కార్డు ని వివరిస్తూ రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కి చెంప చెల్లుమనేలా ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ మద్దతు తెలపాలని కోరుతూ ప్రచారం నిర్వహించిన కొండాయి గ్రామ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కుర్సం వెంకన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అల్ట్రా సౌండ్ యంత్రం స్వాధీనం

**- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి**







**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పి.సి. పి.ఎన్.డి.టి. చట్టం - 1994 ప్రకారం అనధికారికంగా ఉపయోగిస్తున్న పోర్టబుల్ అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి ఒక ప్రకటనలో తెలిపారు.డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ చందు నాయక్, ఖమ్మం అర్బన్ పోలీస్ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించామని, తనిఖీ సమయంలో హిటాచీ మోడల్ EUB-405 PLUS పోర్టబుల్ అల్ట్రాసౌండ్ యంత్రం, ఒక ప్రోబ్, రెండు అల్ట్రాసౌండ్ జెల్ సీసాలను సాక్షుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ యంత్రాలు నిర్దిష్ట అధికార రిజిస్ట్రేషన్ లేకుండా పనిచేస్తున్నట్లు గుర్తించామని, ఇందులో సల్లోజా వెంకటేష్ (వయసు 30, పాండురంగపురం, ఖమ్మం రూరల్), బానోత్ హుస్సేన్ (వయసు 40, వైఎస్సార్ కాలనీ, ఖమ్మం అర్బన్) సంఘటన స్థలంలో ఉన్నారని అన్నారు. తక్షణమే పంచనామా నిర్వహించి, అధికారిక ఫిర్యాదు ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ లో పి.సి.పి.ఎన్.డి.టి. ఇతర సంబంధిత చట్టాల ఆధారంగా కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజలు సురక్షిత, ఆనంద దీపావళి జరుపుకోవాలి

- **దీపావళి టపాసుల షాపుల ఏర్పాట్లు, జాగ్రత్తలపై అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జిల్లా ప్రజలు సురక్షిత, ఆనందమయ దీపావళి జరుపుకునేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అధికారులతో దీపావళి టపాసుల షాపుల ఏర్పాట్లు, చేపట్టాల్సిన జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దీపావళి పండుగకు అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. పోలీస్, మునిసిపల్, రెవిన్యూ, పంచాయతీ తదితర శాఖలన్ని సమన్వయంతో పనిచేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్థానిక ఎస్ఆర్, బిజిఎన్ఆర్ కళాశాల మైదానంలో టపాసుల షాపుల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. షాపుల ఏర్పాటు అనుమతుల మంజూరు లో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. అగ్నిమాపక శాఖ ఎన్ఓసి, మునిసిపల్, గ్రామ పంచాయతీ అనుమతులు ఉండాలన్నారు. షాపులు ప్రేలుడు రహిత సామాగ్రితో తయారయి ఉండాలన్నారు. షాపు షాపుకు కనీసం 3 మీటర్ల దూరం పాటించాలన్నారు. ఎదురెదురుగా షాపుల ఏర్పాటు వుండరాదన్నారు. ఒక క్లస్టర్ లో 50 షాపులకు మించి ఉండకుండా చూడాలన్నారు. నిషేధిత టపాసులు అమ్మకుండా నిఘా పెట్టాలన్నారు. మైదానంలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా ఇసుక, వాటర్ ట్యాంకర్లు, ఫైర్ ఇంజన్ల ను అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్ పనుల్లో లూజ్ వైర్లు, అతుకుల వైర్లు లేకుండా చూడాలని, అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. హెల్త్ సూపర్వైజర్, ఏఎన్ఎం లతో వైద్య శిబిరం ఏర్పాటుచేసి, డ్రెస్సింగ్ కిట్స్ అందుబాటులో ఉంచాలని, దీపావళి పండుగ రోజు, స్పెషలిస్ట్ డాక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రజలు ప్రమాదాలు, ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నెం. 1077 కు కాల్ చేస్తే, అధికారులు స్పందించి, వెంటనే చర్యలు చేపడతారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి ప్రసాద రావు, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాస చారి, ఎస్ఆర్%ం%బిజీ ఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ షఫీయుల్లా, జిల్లా అగ్నిమాపక అధికారి బి. అజయ్ కుమార్, జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. చందునాయక్, ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, మధిర, వైరా, సత్తుపల్లి మునిసిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు,పాల్గొన్నారు.

# సమాచర హక్కు ఆయుదాన్ని సక్రమంగా వాడుదాం

**ఆక్రమ అవినితిని నిర్మూలిద్దాం!**

**చుంచు రాజేందర్ డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా కార్యదర్శి నరేష్**




**హన్మకొండ,అక్టోబర్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్)** సమాచారా హక్కుచట్టం అనే ఆయుధాన్ని సక్రమంగా వినియోగించుకోని, ఆక్రమ అవినితిని నిర్మూలించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, హనుమకొండ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ పిలుపునిచ్చారు.బుధవారం నాడు హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం దేవన్నపేట గ్రామంలో డి బి ఎఫ్ ఆద్వర్యంలో సమాచార హక్కు చట్టం 20 ఏండ్లు పూర్తి అయిన సందర్భంగా పరిరక్షణ వారోత్సవాల ప్రచారోద్యమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా చుంచు రాజేందర్, నరేష్ మాట్లాడుతూసమాచార హక్కు చట్టం, 2005, ఆర్ టి ఐ అనేది ప్రభుత్వ రంగ సంస్థల నుండి సమాచారం పొందడానికి పౌరులకు అధికారాన్నిచ్చే చట్టమే ఈ ఆర్ టి ఐ చట్టం.చట్టం వచ్చి 20 సంవత్సరాలు పూర్తవుతున్నందున ఈ నెల 5 నుండి 12 వరకు జరుగుతున్న వారోత్సవాలలో బాగంగా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, మేదావులు పాల్గోని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ కార్య కలాపాలలో పారదర్శకత, జవాబు దారీతనాన్ని ప్రోత్సహిస్తూ అవినీతిని అరి కట్టడానికి సమాచార హక్కు చట్టం సహాయ పడుతుందన్నారు. ఈ చట్టం ప్రకారం, భారతీయ పౌరులు ప్రభుత్వ సంస్థల వద్ద ఉన్న సమాచారాన్ని, రికార్డులను కోరవచ్చు. ఈ చట్టం వినియోగదారులకు సాధికారతను కల్పించి, ప్రజాస్వామ్య పాలనను బలోపేతం చేస్తుందన్నారు. సమాచార హక్కు చట్టం (ఆర్ టి ఐ) ప్రకారం, ప్రతి భారత పౌరుడు ప్రభుత్వ సంస్థల నుండి సమాచారాన్ని పొందే హక్కును కలిగి ఉంటాడన్నారు. ఈ చట్టం ద్వారా ప్రభుత్వాల పని తీరులో బహిరంగత, జవాబుదారీతనం పెరుగుతూ సమాచారం సులభంగా అందుబాటులో ఉండటం వల్ల అవినీతిని అరికట్టడానికి ఈ చట్టం ఒక ముఖ్య సాధనమన్నారు.పౌరులు లిఖిత పూర్వకంగా సమాచారాన్ని కోరుతూ అభ్యర్థన చేయాలన్నారు. సాధారణం గా సమాచారాన్ని 30 రోజుల లోపు అందించాలి, కొన్ని అత్యవసర సందర్భాలలో 48 గంటల లోపు అందించాలన్నారు.కేంద్రంలో సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్ (సిఐసి), రాష్ట్రాలలో రాష్ట్ర సమాచార కమిషన్లు ఈ చట్టాన్ని అమలు చేస్తాయన్నారు. సమాచార హక్కు చట్టాన్ని నిరుగార్చుటానికి మరొక చట్టాన్ని తిసుకొచ్చి ప్రజల దగ్గర కు వస్తున్న సమాచారాన్ని దూరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు.ఈ కుట్రలకు వ్యతిరేకంగా పౌర సమాజం స్పందించి తిప్పి కొట్టాలన్నారు.ఈ కార్యక్రమంలోడిబిఎఫ్ 65 వ డివిజన్ అధ్యక్షులు ఇసంపల్లి కిరణ్,జిల్లా నాయకులు చుంచు సుందర్, చుంచు రాజు, కృష్ణ, రజక సంఘం నాయకులు పోలేపల్లి సదానందం, నాయకులు రాజు (పవన్), కుమారస్వామి, పాల్సన్,చంటి, సురేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను ఓడిద్దాం.. బిఆర్ఎస్‌ను గెలిపిద్దాం

- **పార్టీ కోసం కష్టపడే వారికే స్థానిక సంస్థ ఎన్నికల్లో పెద్దపీట**
- **బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**





**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అమలు కాని హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిద్దాం.. పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న బిఆర్ఎస్ ను గెలిపించుకుందాం అని ఎమ్మెల్సీ బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, బానోతు చంద్రావతి, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు లు అన్నారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల ముఖ్య కార్యకర్తలతో బుధవారం ఏర్పాటుచేసిన ఈ సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండబెట్టడం కోసం ప్రతి కార్యకర్త నడుంబిగించి పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అమలు కానీ హామీలలతో తెలంగాణ ప్రజలను నయవంచన చేసిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. స్థానిక ఎన్నికల్లో గెలుపు కోసం గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పక్కా ప్రణాళికతో నాయకులు కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా పార్టీ కార్యాలయంలో సమన్వయం కోసం ఎన్నికల సెల్, లీగల్ సెల్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వ ఆగడాలను నిర్బంధాలను ఎదుర్కోవటం కోసం కార్యకర్తలకు జిల్లా కేంద్రం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. సన్నాక సమావేశం అనంతరం నియోజవర్గాల వారీగా ముఖ్య నేతలతో సమావేశాలు నిర్వహించి నాయకుల అభిప్రాయాలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో లకావత్ గిరిబాబు, బానోత్ మంజుల, మరికంటి ధనలక్ష్మి, మొండితోక లతా జయకర్, ఉప్పల వెంకటరమణ, బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, వెల్లంకి సత్యనారాయణ, ముత్యాల సత్యనారాయణ, బిచ్చాల తిరుమలరావు, అజ్మీర వీరు నాయక్, బొమ్మెర రామ్మూర్తి, కట్టా అజయ్ బాబు, ఉన్నం బ్రహ్మయ్య, భాష బోయిన వీరన్న, కట్టా కృష్ణార్జునరావు, పోట్ల శ్రీనివాసరావు, బాణాల వెంకటేశ్వర్లు, వాంకుడోత్ జగన్, వాచేపల్లి లక్ష్మారెడ్డి, రావూరి శ్రీనివాసరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పిల్లల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు

- **15 రోజులలో బాలల సంరక్షణ కేంద్రాల్లో ఉంటున్న పిల్లలకు పూర్తి స్థాయిలో డాక్యుమెంట్ లు అందించాలి**
- **జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పిల్లల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం నిర్వహించిన జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... జిల్లాలో బాలల సంరక్షణ కేంద్రాల్లో ఉంటున్న పిల్లలకు ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఇతర ప్రభుత్వ డాక్యుమెంట్ లను నిబంధనల ప్రకారం ఫాలో అప్ చేస్తూ రాబోయే 15 రోజులలో పూర్తి స్థాయిలో జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గత 3 నెలలకు సంబంధించి ఆర్.బి.ఎస్.కే. పని తీరుపై రిపోర్ట్ అందించాలని అన్నారు. పోక్సో కేసుల నమోదు, వాటిపై తీసుకున్న చర్యలు వివరాలను కలెక్టర్ తెలుసు కున్నారు. పోక్సో చట్టం ప్రకారం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పరిహారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో డి.డబ్ల్యూ.ఓ. కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి విష్ణువందన, సిడిపిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్, డివిజన్ నాయకులతో ముఖ్య సమావేశం**



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్) :**కేంద్ర ఎన్నికల కమిషన్, బీజేపీ ప్రభుత్వ చీకటి ఒప్పందాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్ల చోరీ అంశంపై ప్రజలకు అవగాహన కల్పించి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టాలని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ కోరారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో బుధవారం ఖమ్మం పట్టణ డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులతో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జావేద్ మాట్లాడుతూ.. "ఓట్ చోర్ గద్దె చోడ్" ఉద్యమ పిలుపుల భాగంగా ఏఐసీసీ ఆదేశానుసారము టిపిసిసి సూచన మేరకు ప్రతి డివిజన్ నుండి 100 సంతకాలకు తగ్గకుండా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఒక వ్యక్తికి ఒక ఓటు అనేది రాజ్యాంగానికి మూలస్తంభం అని అన్నారు. స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం బిజెపి చేతుల్లో కీలుబొమ్మగా మారిందని ఆరోపించారు. బీహార్ లో ఓటర్ల లిస్ట్ లో జరిగిన అవకతవకలను ప్రజలకు వివరించాలని కోరారు. అంతే కాకుండా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనరిటీ నాయకులు రబాని, జిల్లా సేవాదళ్ ప్రెసిడెంట్ గౌజ్, నగర మైనరిటీ అధ్యక్షుడు అబ్బాస్ , ఖమ్మం ఎన్ఎస్యుఐ నగర అధ్యక్షుడు యశ్వంత్, ఖమ్మం నగర డివిజన్ ప్రెసిడెంట్స్ రమేష్, శ్రీనివాస్, కనకరాజు, పూర్ణచంద్, మహమూద్, వెంకటయ్య, సుగుణ, కృష్ణ, రమేష్, రవి, రాజీ, ప్రవీణ్, ప్రసాద్, యాకూబ్ పాషా, అబ్దుల్ అహద్, జని, జహీర్, శ్రీనివాస్, విరయ, జనిమియ, శ్రీనివాస్ రావు, నరేందర్, చంద్రశేఖర్, రియాజ్, గజ్జి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా ధాన్యం కొనుగోలు జరగాలి... పటిష్ట కార్యాచరణ రూపొందించాలి

- **కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పన**
- **ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి**
- **ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్**






**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జిల్లాలో వానాకాలం (ఖరీఫ్)- 2025-26 ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేలా పటిష్ట కార్యాచరణ చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. గత సంవత్సరం ఖరీఫ్ సీజన్ లో 2.95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు విజయవంతంగా జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం 3.69 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు పండించిన వరి పంట విస్తీర్ణం, పంట కోతల సమయం, కొనుగోలు కేంద్రాలకు ఎప్పుడు పంటలు తీసుకుని వస్తారనే అంశం వ్యవసాయ శాఖ ప్రణాళిక బద్ధంగా షెడ్యూల్ చేయాలని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం దాన్యం కొనుగోలుకు వేర్వేరు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టార్ఫాలిన్, గన్ని సంచులు మొదలైన మౌళిక వసతులు ఉండేలా చూడాలని అన్నారు. త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతుల ఇంటికి గన్నీ బ్యాగులు ఇవ్వడానికి వీలు లేదని అన్నారు. కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉన్న బస్తాల వివరాలను ఎప్పటికప్పుడు నోటీసు బోర్డులో అప్ డేట్ చేయాలని అన్నారు. ఓపిఎంఎస్, ప్రోక్యూర్మెంట్ సెంటర్ సెల్ఫ్ అసెస్మెంట్ పోర్టల్ పిపిసి అప్ గ్రేడేషన్ పై శిక్షణ ఇస్తామన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా పటిష్ట వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, మండల ప్రత్యేక అధికారులు, సెంటర్ ఇన్చార్జి లు ఐ.కె.పి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# మళ్లీ అవకాశాలు పట్టుకుంటున్న పూజా



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న మోస్ట్ టాలెంటెడ్ భామల్లో టాప్‌లో ఉంటుంది పూజాహెగ్డే. తమిళం, హిందీ, తెలుగు భాషల్లో టాప్ స్టార్లతో కలిసి నటించి వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఈ పొడుగు కాళ్ల సుందరికి తెలుగులో హిట్ పడక చాలా కాలమే అవుతుంది. తెలుగులో కూడా బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంటున్న మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్. ఈ లీడింగ్ హీరో రవి నెలకుడిటి దర్శకత్వంలో ఓ తెలుగు సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్‌లో జెట్ స్పీడ్‌లో షూటింగ్ కొనసాగుతోంది. ఈ సినిమాతో లాంగ్ గ్యాప్ తర్వాత పూజా హెగ్డే మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. తాజా కథనాల ప్రకారం ఈ సినిమా కోసం పూజా హెగ్డే ఏకంగా రూ.3 కోట్లు పారితోషికం తీసుకుంటుందని టాక్. అయితే రెమ్యునరేషన్ భారీగా డిమాండ్ చేస్తున్న కారణంగా పూజాహెగ్డే తెలుగు సినిమాలకు దూరమైందని కొన్ని రోజుల క్రితం వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ దుల్కర్ సల్మాన్ టీంకు ఈ విషయంలో ఎలాంటి అభ్యంతరాలు లేకపోవడంతో పూజా హెగ్డేను తమ టీంలోకి తీసుకుందట. ఇక ఈ పుకార్లకు ఫుల్ స్టాప్ పెడుతూ తెలుగులో దుల్కర్ సల్మాన్ సినిమాతో మళ్లీ ఫాంలోకి రావాలని చూస్తున్నట్టు అర్థమవుతుంది. ఇటీవలే రజినీకాంత్ నటించిన కూలీ సినిమాలో మోనికా సాంగ్‌లో మెరిసింది పూజా హెగ్డే. ఈ పాటలో అందాలు ఆరబోస్తూ కుర్రకారుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. కూలీ సాంగ్ భారీ హిట్ అయింది. ఇక దుల్కర్ సల్మాన్ సినిమా బ్లాక్ బస్టర్ అయితే పూజాహెగ్డేకు తెలుగులో మళ్లీ మంచి రోజులు వచ్చినట్టేనని చెప్పొచ్చు.

# మాస్ జాతర నుంచి మరో పాట

## ఓటేటోలే పాటపై విమర్శలను తిప్పికొట్టిన రవితేజ





రవితేజ హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా కొత్త దర్శకుడు భాను భోగవరపు తెరకెక్కించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మాస్ జాతర'. అక్టోబర్ 31న రిలీజ్ కానుంది. ఈనేపథ్యంలో 'హుడియో హుడియో' పాటను విడుదల చేయనున్నారు. చిట్టి చిలకా.. చిన్న మొలకా..అంటూ సాగే లిరిక్స్‌ను దేవ్ రాయగా అబ్దుల్ వహాబ్, భీమ్స్ సిసిరోలియో ఆలపించారు. ఇటీవల ఇందులోని 'ఓలే ఓలే' లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ పాట లిరిక్స్‌లో అసభ్య పదాలు ఉన్నాయిని విమర్శలు వచ్చాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రవితేజ, దర్శకుడు ఈ విమర్శలపై స్పందించారు. కొన్నిటిపై బోల్డ్ మూవీలు అనే ముద్ర వేస్తారు. అలాంటి వాటితో ఎవరికీ ఇబ్బంది రాదు. కానీ, వారికి నా సినిమాతో మాత్రమే సమస్య వచ్చింది. మా గ్రామాల్లో స్థానికంగా జరిగే ఉత్సవాల్లో కొంతమంది చిన్న చిన్న కథలను పాటలుగా చెబుతుంటారు. వాళ్లు తిట్టుకున్నట్లు అనిపిస్తుంది కానీ, వాస్తవానికి వాళ్లు చాలా ప్రేమగా మాట్లాడుకుంటారని దర్శకుడు భాను అన్నారు. విమర్శలు చేసేవారు కేవలం పాటలోని కొన్ని పదాలను మాత్రమే చూస్తున్నారు. తర్వాత వచ్చే సరదా సంభాషణలను చూడడం లేదు. సినిమా చూశాక ఈ పాట వెనక ఉన్న అసలు కథ మీకు అర్థమవుతుంది. ప్రేక్షకులకు అందరికీ ఈ పాట నచ్చుతుంది. అయినా ఇప్పుడు ఇంగ్లిష్‌లో కొన్ని పదాలు సాధారణం అయిపోయాయి. వాటిని తెలుగులో చెప్పినప్పుడే కొందరికి సమస్య వస్తుందని రవితేజ చెప్పారు. ఇక ఈ పాట సినిమాలో సన్నివేశానికి సరిగ్గా సరిపోతుందని శ్రీలీల అన్నారు.

# ఓటిటిలోకి వార్-2 ఎంటర్

బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్, టాలీవుడ్ స్టార్ నటుడు ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం వార్. కియారా అద్వానీ ఈ సినిమాలో కథానాయికగా నటించగా.. అనిల్ కపూర్, అశుతోష్ రాణా, అలియాభట్, బాబీ దేవోల్, శర్వారీ వాఘ్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించగా.. యష్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మించాడు. ఈ చిత్రం ఇండెపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం అక్టోబర్ 9 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇండియన్ రా ఏజెన్సీలో ప్రముఖుడైన ఏజెంట్ కబీర్(హృతిక్) కిరాయి హంతకుడిగా మారి హత్యలు చేస్తుంటాడు. ఇదిలావుంటే.. చైనా, రష్యా, శ్రీలంక, మయన్మార్, బంగ్లాదేశ్ దేశాలన్నీ ఒక కోటరీగా మారి, 'కలి' పేరుతో ఇండియా పతానానికి ఎ÷–లాన్ చేస్తాయి. ఈ మిషన్‌ని కబీర్‌కు అప్పజెబుతాయి. కబీర్‌ను అడ్డుకునేందుకు విక్రమ్ చలపతి (జూనియర్ ఎన్టీఆర్) రంగంలోకి దిగుతాడు. అసలు కబీర్‌కీ, విక్రమ్‌కు మధ్య ఉన్న బంధం ఏంటి? 'కలి' వల్ల భారత ప్రధానికి పొంచివున్న ముప్పును వీరిద్దరూ ఎలా ఆపారు? ఈ మిషన్‌లో వింగ్ కమాండర్ కావ్య లూత్ర(కియారా అద్వానీ) పాత్ర ఏంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.




# 70లోనూ అదే స్టైల్!






వయసు కేవలం ఒక అంకె మాత్రమేనని మెగాస్టార్ చిరంజీవి మరోసారి నిరూపించారు. 70 ఏళ్ల వయసులోనూ ఆయన తన స్టైల్, ఎనర్జీతో అభిమానులను ఫిదా చేస్తున్నారు. ఇటీవల రవి స్టూడియోస్ నిర్వహించిన ఒక ప్రత్యేక ఫొటోషూట్‌లో చిరంజీవి పాల్గొన్నారు. తన నివాసంలో జరిగిన ఈ షూట్‌లో ఆయన ఐదారు రకాల కాస్ట్యూమ్స్ మార్చి ఫొటోలకు ఫోజులిచ్చారు. ఈ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఈ ఫొటోలలో చిరంజీవి లుక్స్ చూసిన నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. "70 ఏళ్లలో కూడా 40 ఏళ్ల కుర్రాడిలా అదరగొడుతున్నారు" అంటూ ప్రశంసలతో కామెంట్లు పెడుతున్నారు. ఆయన ఫిట్‌నెస్, గ్రేస్ చూసి ముగ్ధులవుతున్నారు. ఇటీవల 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమాలోని ఓ పాటలో చిరంజీవి స్టైలింగ్‌పై కొన్ని విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే, ఈ కొత్త ఫొటోషూట్‌తో ఆ విమర్శలన్నింటికీ ఆయన స్టైలిష్‌గా సమాధానం ఇచ్చారని అభిమానులు భావిస్తున్నారు.సినిమాల విషయానికొస్తే, 'భోళా శంకర్' తర్వాత కొంత విరామం తీసుకున్న చిరంజీవి, 2025లో మాత్రం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉండనున్నారు. ఆయన నటిస్తున్న 'మన శంకరవరప్రసాద్ గారు' జనవరిలో విడుదల కానుండగా, భారీ అంచనాలతో రూపొందుతున్న 'విశ్వంభర' వేసవిలో ప్రేక్షకుల ముందుకు రానుంది.వీటితో పాటు దర్శకుడు బాబీతో ఒక పవర్‌ఫుల్ యాక్షన్ సినిమా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మరో వయలెంట్ డ్రామా చేయనున్నారు. శ్రీకాంత్ ఓదెల సినిమాలో చిరంజీవి సరికొత్త మేకోవర్‌లో కనిపించనున్నారని సమాచారం. ఇవి కాకుండా మరో రెండు, మూడు ప్రాజెక్టులు కూడా చర్చల దశలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వయసులోనూ ఆయన చూపిస్తున్న డెడికేషన్ ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తోంది.

# ఇన్‌స్టాగ్రామ్ మెసేజ్‌తో మా ప్రేమ మొదలైంది

## : శోభిత గురించి చైతూ కామెంట్స్

నటుడు అక్కినేని నాగ చైతన్య, నటి శోభితా ధూళిపాళ వైవాహిక జీవితాన్ని ఆనందంగా గడుపుతున్నారు. తాజాగా వారి ప్రేమ ప్రయాణం గురించి చైతన్య ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. దాదాపు రెండేళ్ల పాటు ప్రేమలో ఉన్న ఈ జంట ఇటీవల వివాహ బంధంతో ఒక్కటైన సంగతి తెలిసిందే. తాజాగా ప్రముఖ నటుడు జగపతిబాబు హోస్ట్ చేస్తున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' అనే టాక్ షోలో పాల్గొన్న చైతన్య, తన భార్య శోభితతో పరిచయం ఎలా జరిగిందో సరదాగా వివరించారు.



తమ ప్రేమకథకు సోషల్ మీడియానే వేదికైందని చైతన్య తెలిపారు. "నా భార్యను మొదటిసారి ఇన్‌స్టాగ్రామ్‌లో కలుస్తానని అస్సలు ఊహించలేదు. ఆమె వర్క్ నాకు బాగా తెలుసు. ఒకసారి నేను నా క్లౌడ్ కిచెన్ గురించి పోస్ట్ పెట్టినప్పుడు, ఆమె ఒక ఎమోజీతో కామెంట్ చేసింది. అక్కడి నుంచే మా మధ్య చాటింగ్ మొదలైంది. ఆ తర్వాత మేమిద్దరం కలుసుకున్నాం" అంటూ నవ్వుతూ గుర్తుచేసుకున్నారు.తన జీవితంలో శోభిత ప్రాధాన్యతను వివరిస్తూ, "శోభిత నా భార్య... ఆమె నా అతిపెద్ద బలం, మద్దతు. ఆమె లేకుండా నేను ఉండలేను" అని చైతన్య చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వ్యక్తిగత జీవితంలో సంతోషంగా ఉన్న ఆయన, వృత్తిపరంగా కూడా కొత్త ప్రయోగాలు చేస్తున్నారు.ఇక సినిమాల విషయానికొస్తే, నాగ చైతన్య ప్రస్తుతం 'విరూపాక్ష' చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు కార్తీక్ వర్మ దండుతో ఒక హారర్ థ్రిల్లర్ చేస్తున్నారు. ఇటీవలే ప్రారంభమైన ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి 'కాంతార' ఫేమ్ అజనీష్ లోకనాథ్ సంగీతం అందిస్తుండగా, 2026లో సినిమా విడుదలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.